


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY — నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 14 గురువారం | ఆగస్టు 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 330

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur



## 'హరిజన' పదం వాడకంపై నిషేధం 2

- కొత్త పదబంధాలు: షెడ్యూల్డ్ కులాలు
- మానవ హక్కుల కమిషన్ మార్గదర్శకాలు
- ప్రభుత్వ పత్రాలు, రికార్డుల్లో మార్పులు



## ఆధార్, ఓటరు ఐడీ కార్డులతో భారత పౌరులు కాలేరు.. కోర్టు కీలక వ్యాఖ్యలు

- ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డులపై కోర్టు కీలక వ్యాఖ్యలు
- అవి భారతీయ పౌరసత్వాన్ని నిర్ధారించలేవు
- 1955 పౌరసత్వ చట్టం ప్రకారమే సిటిజన్‌షిప్

2

# త్వరలో మోదీ అమెరికా టూర్

- సెప్టెంబర్‌లో అమెరికా పర్యటనకు ప్రధాని మోదీ
- ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల్లో పాల్గొననున్న ప్రధాని
- మోదీ-ట్రంప్ ముఖాముఖి భేటీకి అజెండా సిద్ధం
- 50% టారిఫ్‌తో భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు
- టెక్స్‌టైల్ సహా పలు రంగాలపై టారిఫ్ ప్రభావం
- ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కీలకం
- వ్యవసాయం, పాల ఉత్పత్తుల మార్కెట్ విభేదాలు

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్‌లో అమెరికాలో పర్యటించనున్నారు. ఐక్యరా జ్యసమితి సర్వసభ్య సమావేశాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ పర్యటనలో భాగంగా- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ముఖాముఖి సమావే శం కానున్నారు. దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలు, అజెండా రూపొందుతోంది. ఇరుదేశాల మధ్య దెబ్బ తిన్న వాణిజ్య సంబంధాలను చక్కదిద్దడ మే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం అని అధికార వర్గాలు తెలిపాయి. డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్ వల్ల భారత్ తీవ్ర ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. గతంలో ఎప్పుడూ లేనంత టారిఫ్ ను చెల్లించాల్సి వస్తోంది. దీనివల్ల దేశీయంగా పలు పరిశ్రమలు దెబ్బతినే ప్రమాదం నెలకొని ఉందని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రత్యేకించి- టెక్స్ టైల్.. దాని అనుబంధ రంగాలు కుదేల్ అవుతాయనే ఆందోళనలు వ్యక్తమౌతోన్నా యి. అమెరికా ఎగుమతులపై ఆధారపడ్డ అన్ని రంగాలనూ ఈ టారిఫ్ తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఈ పరిస్థితుల మధ్య.. ప్రధాని మోదీ అమెరికా పర్యటన చేపట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. డొనాల్డ్ ట్రంప్‌తో ముఖాముఖి భేటీ కాబోతోండటం చర్చనీయాంశమైంది. న్యూయార్క్ సెప్టెంబరు 23వ తేదీన ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో పాల్గొనేందుకు సభ్య దేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులు సెప్టెంబరు చివరి వారంలో న్యూయార్క్ కు చేరుకుంటారు. ఇందులో పాల్గొనడానికి ప్రధాని మోదీ.. అమెరికాకు బయలుదేరి వెళ్తారని అధికార వర్గాలు వెల్లడించాయి. డొనాల్డ్ ట్రంప్ తో పాటు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఇతర దేశాధినేతలతో ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. ఒకవేళ మోదీ-ట్రంప్ భేటీ జరిగితే.. 7 నెలల కాలంలో ఇది రెండవ సమావేశం అవుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో మోదీ వైట్‌హౌస్‌ను సందర్శించిన విషయం తెలిసిందే. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటిసారి ఆయనను కలిశారు మోదీ. ట్రంప్ మొదటి పదవీకాలంలో, మోదీతో ఆయనకు వ్యక్తిగత అనుబంధం ఏర్పడింది. ట్రంప్ తన రెండవ పదవీకాలంలో టారిఫ్ ల విషయంలో దూకుడుగా వ్యవహరించడం వల్ల ఆ స్నేహం దెబ్బతింది. అయినప్పటికీ ట్రంప్ మోదీని తరచుగా తన స్నేహితుడిగానే అభివర్ణిస్తుంటారు. వచ్చే వారాల్లో మోదీ-

## అజార్ కు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్



2

## ఏపీకి కేంద్రం వరం తెలంగాణాకు శాపం

### కేంద్రం తీరుపై తెలంగాణా మంత్రి శ్రీధర్ బాబు అసహనం

- ఏపీలో సెమీకండక్టర్ ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్
- తెలంగాణ ప్యాకేజింగ్ కంపెనీ ప్రతిపాదనకు కేంద్రం 'నో'
- మహేశ్వరంలో 10 ఎకరాలు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఒక ఎకరా కూడా ఇవ్వని ఏపీకే ఆమోదం ఎలా?
- కేంద్రం వివక్షపై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం
- అంతర్జాతీయ పెట్టుబడిదారులకు తప్పు సందేశం
- రాజకీయ నిర్ణయాలు - తెలంగాణ అభివృద్ధికి ఆటంకం




**.హైదరాబాద్-నవభూమిబ్యూరో**

కేంద్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక విధంగా, తెలంగాణ రాష్ట్రాన్ని మరో విధంగా చూస్తోందా? తెలంగాణ రాష్ట్రంలో అన్ని మౌలిక వసతులు ఉన్నప్పటికీ, పారిశ్రామిక ప్రగతికి కేంద్రం తమ వంతు సాయం అందించడం లేదా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ప్రత్యేకమైన దృష్టిని సారిస్తుందా? ఏపీకి కేంద్రం వరం తెలంగాణాకు శాపమైందా? అంటే అవును అనే చెబుతున్నారు తెలంగాణ రాష్ట్ర మంత్రులు. కేంద్రం తీరుపై తెలంగాణా మంత్రి శ్రీధర్ బాబు అసహనం ఏపీలో సెమీ కండక్టర్ల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి, కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకోవడంతో తాజాగా తెలంగాణ మంత్రులు స్పందించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్రం తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. తెలంగాణా ప్రాజెక్ట్ కు అంగీకరించని కేంద్రం ఏపీకి కొత్త ప్రాజెక్టులను కేటాయించి తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందని ఆయన ఆరోపించారు.ప్రపంచ స్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దీనికోసం మహేశ్వరంలో 10ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు రాయితీలు కూడా ఇవ్వడానికి ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామని పేర్కొన్నారు. కేంద్ర క్యాబినెట్ ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. 10ఎకరాల స్థలం ఇచ్చినా తెలంగాణాకు నో.. ఏపీకి ఒకే సెమీ కండక్టర్ తరహా ప్రాజెక్ట్ కోసం తెలంగాణ అన్ని అనుమతులు ఇచ్చిందన్నారు. తెలంగాణ ప్రైమ్ లోకేషన్‌లో 10 ఎకరాల స్థలం కేటాయించామని, ఏపీ ఒక ఎకరా కూడా కేటాయించకున్నా కేంద్రం ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఇలాంటి కేంద్ర విధానాలను తెలంగాణ సహించబోదని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. కేవలం కాగితాలకే పరిమితమైన వారికి ఎలా

# హైదరాబాద్‌లో మరో స్టీల్ బ్రిడ్జి

- నల్గొండ చౌరస్తా-ఒవైసీ జంక్షన్ ఫ్లైఓవర్ పనులకు వేగం
- రూ. 620 కోట్ల వ్యయంతో 2.58 కిలోమీటర్ల ప్రాజెక్టు
- మార్చి 2026 నాటికి పూర్తి చేయాలన్న జీహెచ్‌ఎంసీ
- భూసేకరణ జాప్యం నివారించాలని అధికారులకు ఆదేశాలు
- ట్రాఫిక్ రద్దీ తగ్గింపులో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి
- ఇందిరా పార్క్-వీఎస్టీ స్టీల్ బ్రిడ్జి తరువాత రెండో పొడవైన ఫ్లైఓవర్
- చంచల్‌గూడ నుంచి యాదగిరి థియేటర్ వరకు నాలుగు లేన్ల నిర్మాణం



2

**హైదరాబాద్-నవభూమి బ్యూరో**

హైదరాబాద్ నగరంలోని వాహనదారులకు గుడ్‌న్యూస్. త్వరలో మరో స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి రానుంది. నగరంలోని కీలకమైన నల్గొండ చౌరస్తా-ఒవైసీ జంక్షన్ స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టును మార్చి 2026 నాటికి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మంగళవారం ఆయన ఈ ఫ్లైఓవర్ పనులను మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలాతో పర్యవేక్షించారు. హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ

## బెట్టింగ్ యాప్స్ కేసు.. ఈడీ విచారణకు హాజరైన నటి మంచులక్ష్మి

- ఇప్పటికే ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటిల విచారణ పూర్తి
- ఒప్పందాలు, ఆర్థిక లావాదేవీలపై వివరాలు సేకరిస్తున్న ఈడీ
- మనీలాండరింగ్ చట్టం కింద మొత్తం 29 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు

**హైదరాబాద్-నవభూమి బ్యూరో**

అక్రమ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా నటి, నిర్మాత మంచు లక్ష్మీ ప్రసన్న బుధవారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఉదయం సుమారు 10:30 గంటలకు ఆమె బషీర్‌బాగ్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి చేరుకున్నారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గాను కుదుర్చుకున్న ఒప్పందాలు, అందుకు ప్రతిఫలంగా అందుకున్న పారితోషికం, ఇతర ఆర్థిక లావాదేవీల గురించి ఈడీ అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మంచు లక్ష్మి నుంచి అధికారులు వాంగ్మూలాన్ని



2

నమోదు చేసే అవకాశం ఉంది.

ఇప్పటికే ఈ కేసులో ప్రముఖ నటులు ప్రకాశ్ రాజ్ (జులై 30), విజయ్ దేవరకొండ (ఆగస్టు 6), రానా దగ్గుబాటి (ఆగస్టు 11) ఈడీ అధికారుల ఎదుట

## బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి బాలకృష్ణ శంకుస్థాపన

- అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రికి శంకుస్థాపన
- నేలపాడు నుంచి అనంతవరం వెళ్లే దారిలో ఆసుపత్రి నిర్మాణం
- తొలి దశలో 500 పడకల సామర్థ్యంలో ఆసుపత్రి నిర్మాణం

2

**అమరావతి-నవభూమి ప్రతినిధి**



అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నూతన క్యాంపస్‌కు బాలయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు చేసిన నినాదాలకు బాలయ్య తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా గెలుస్తానంటూ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోను అభిమానులు వైరల్ చేస్తున్నారు. అలాగే పేదలకు అత్యాధునిక క్యాన్సర్ సేవలు అందించడమే లక్ష్యంగా బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు బాలకృష్ణ తెలిపారు.

# హెచ్-1బీ లాటరీకి గుడ్ బై?

### జీతం ఆధారంగా వీసాల జారీకి అమెరికా సన్నాహాలు!

- ఇకపై లాటరీకి బదులుగా జీతం ఆధారంగా వీసాల ఎంపిక
- అధికవేతనాలు పొందే ఉద్యోగాలకే ప్రాధాన్యతనిచ్చే అవకాశం
- విదేశీ గ్రాడ్యుయేట్లు, ప్రారంభ స్థాయి ఉద్యోగులకు కష్టతరం కానున్న హెచ్-1బీ

2




**వాషింగ్టన్-నవభూమి బ్యూరో**

అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీ నిపుణులకు, ముఖ్యంగా భారతీయులకు అత్యంత కీలకమైన హెచ్-1బీ వీసా జారీ ప్రక్రియలో భారీ మార్పులు రానున్నాయి. ఇప్పటివరకు అనుసరిస్తున్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో వేతనాల ఆధారంగా వీసాలను ఎంపిక చేసే కొత్త విధానానికి అమెరికా ప్రభుత్వం సిద్ధమవుతోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) రూపొందించిన ఈ కీలక ప్రతిపాదనకు వైట్ హౌస్‌లోని కీలక విభాగం ఆమోదముద్ర వేసినట్టు


## నిండుకుండలా నాగార్జునసాగర్



2

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకంపై సుప్రీం స్టే

2



భారత రాష్ట్ర సమితి నేత దాసోజు శ్రవణ్, సత్యనారాయణ

# తెలంగాణ రాజకీయాల్లోకి బాలకృష్ణ ఎంట్రీ..?



- తెలంగాణ టీడీపీ పార్టీ పగ్గాలు చేపట్టే అవకాశం
- ఇప్పటికే సంకేతాలు ఇచ్చిన నందమూరి బాలకృష్ణ
- ఏపీ,తెలంగాణలలో ఎక్కడ పోటీ చేసినా గెలుస్తానన్న వ్యాఖ్య
- కొత్త చర్చకు దారి తీసిన బాలయ్య వ్యాఖ్యలు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేళ టీడీపీ శ్రేణుల్లో కొత్త చర్చ

2

**హైదరాబాద్-నవభూమి బ్యూరో**

తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నందమూరి బాలకృష్ణ రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేశారు. హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజల ఆదరణ చూరగొన్న బాలకృష్ణ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశమయ్యాయి. తాను ఆంధ్రా, తెలంగాణ ఎక్కడ పోటీ చేసినా విజయం సాధిస్తానని బాలకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో, అభిమానుల్లో కొత్త చర్చకు తెరలేపాయి. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్న ప్రస్తుత తరుణంలో బాలకృష్ణ ఈ విధంగా మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలుగుదేశం పార్టీపై తెలంగాణ ప్రజల్లో ఇప్పటికీ అభిమానం ఉందని, బాలయ్య వంటి సినీ, రాజకీయ

## పులివెందుల, ఒంటిమిట్టలో అరాచకం

### వీడియోలు బయటపెట్టిన జగన్

**అమరావతి-నవభూమి ప్రతినిధి**



2

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదనడానికి నిన్న జరిగిన ఎన్నికలే నిదర్శనమని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తెలిపారు. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయనడానికి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలే నిదర్శనం అన్నారు. బూత్ ల్లో వైసీపీ ఏజెంట్లే లేకుండా ఎన్నికలు రిగ్గింగ్ చేశారన్నారు. సాక్ష్యాత్తు పోలీసులే బూత్ లోకి వెళ్లిన ఏజెంట్ల ఫామ్‌లు చింపేసిన పరిస్థితి దేశంలోనే ఎక్కడా ఉండదన్నారు. ఓటర్లను గుర్తించాల్సిన, ఓటర్ల జాబితాల్ని గుర్తించాల్సిన పోలింగ్ ఏజెంట్లనే లేకుండా చేశారన్నారు. పోలింగ్ ఏజెంట్లే లేకుండా ఎన్నికలు నిర్వహించడం ఎక్కడా చూడలేదన్నారు. అవి ఎన్నికలు ఎలా అవుతాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్న వాళ్లు వీటిని ప్రశ్నించకపోతే, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేకపోతే అది బతకదన్నారు. ఎన్నికల ప్రక్రియ హాస్యాస్పదమవుతుందన్నారు. రాష్ట్రంలో సీఎంగా ఉన్న చంద్రబాబు, ఆయన అనుకూల మీడియా అజెండా ప్రజలకు మంచి చేయడం కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కాదని, ప్రజల్ని పాలకులు మోసం చేస్తే ప్రశ్నించడం కాదని, దోచుకో పంచుకో తినుకో మాత్రమే అన్నారు. చంబల్ లోయలో బందిపోట్లను మించి చంద్రబాబు పులివెందుల ఓట్లు వేయించుకున్నారన్నారు. పోలీసులు దాన్ని దగ్గరుండి ప్రోత్సహించారన్నారు. చంద్రబాబుకు తన పాలనపై నమ్మకం ఉంటే,

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



## గణేశ్ మండపాల జియో ట్యాగింగ్ తప్పనిసరి





**హైదరాబాద్-నవభూమి:** గణేశ్ నవరాత్రుల సందర్భంగా సెక్టార్ ఎస్ఐలు తమ పరిధిలో ఏర్పాటు చేసిన మండపాల పూర్తి వివరాలు సేకరించి జియో ట్యాగింగ్ చేయాలని నగర సీపీ సీవీ ఆనంద్(%జూ జు ాాఖుఅం%) సూచించారు. మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. కమిషనరేట్ కార్యాలయం నుంచి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నతాధికారుల నుంచి ఎస్సైల వరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఇన్‌స్పెక్టర్లు మండపాల నిర్వాహకులతో తరచూ సమావేశాలు నిర్వహించి వారికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో అడిషల్ సీపీలు విక్రమ్‌సింగ్ మాన్, పి.విశ్వప్రసాద్, జాయింట్ సీపీలు జోయల్ డేవిస్, పరిమళాహనా నూతన్, డీసీపీ అపూర్వారావు, పుష్పతోపాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## నవ వార్త



## ఘోర ప్రమాదం..
### 10 మంది స్పాట్ డెడ్



**జైపుర్-నవభూమి:** రాజ స్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. దౌసా-మనోహర్‌పూర్ రోడ్డులో వ్యాను, కంటైనర్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదం లో 10 మంది మృతి చెంది నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఏడుగురు పిల్లలు ఉన్నట్లు సమాచారం. అయితే.. రాజస్థాన్‌లోని ఖాతు శ్యామ్ ఆలయంలో ప్రార్థనలు చేసి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ప్రమాదం గురించి వివరాలను తెలియజేస్తూ దౌసా జిల్లా కలెక్టర్ దేవేంద్ర కుమార్ మాట్లాడుతూ.. " తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం, బాపి సమీపంలో జరిగిన ప్రమాదంలో 10 మంది మరణించారు. 9 మందిని చికిత్స కోసం రిఫర్ చేశారు. మరో ముగ్గురు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు... ప్యాసింజర్ పికప్ ట్రైలర్ ట్రక్ మధ్య ప్రమాదం జరిగింది. వారికి చికిత్స కొనసాగుతోంది." అని అన్నారు.

## నిండుకుండలా నాగార్జునసాగర్
### 24 గేట్ల ఎత్తివేత

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. దీంతో, శ్రీశైలం, నాగార్జునసాగర్ కు భారీగా వద నీరు చేరుతోంది. నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. సాగర్ ప్రాజెక్టులో మొత్తం 26 గేట్లు ఉండగా 24 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇక సాగర్‌కు ఇన్ ఫ్లో 1,74,533 క్యూసెక్కులు ఉండగా, ఔట్ ఫ్లో 2,33,041 క్యూసెక్కు లుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా... ప్రస్తుత నీటిమట్టం 589.30 అడుగులుగా ఉంది. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా... ప్రస్తుతం 309.95 టీఎంసీలకు చేరుకుంది.

## ఎమ్మెల్సీలుగా కోదండరాం,అమీర్ అలీఖాన్ నియామకంపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ-నవభూమి:** తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది.
ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియాంకాలను భారత రాష్ట్ర సమితి నేత దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. నేడు తీర్పు వెలువరించింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది.

## హైదరాబాద్‌లో వర్షం..

**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో వర్షం మళ్లీ మొదలైంది. నగర వ్యాప్తంగా మోస్తరు వర్షం కురుస్తుంది. మరో రెండు గంటల్లో భారీ వర్షం, సాయంత్రం సమయానికి అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్‌మ్యాన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. కాబట్టి నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వీలైనంత వరకు ఇండ్లకే పరిమితం కావాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని సూచించారు. ఇక ప్రయివేటు ఉద్యోగులు సాధ్యమైనంత వరకు వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రిఫరెన్స్ ఇవ్వాలని సూచించారు.ప్రస్తుతం బంజారాహిల్స్, ఖైరతాబాద్, మియాపూర్, చందానగర్, రాయదుర్గం, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, కుత్బుల్లాపూర్, దుండిగల్, బాలానగర్, గండిమైసమ్మ, సూరారం, సుచిత్ర, కొంపల్లి, జీడిమెట్ల, అల్వాల్, బొల్లారం, సికింద్రాబాద్, చిలకలగూడ, బోయిన్‌పల్లి, లింగంపల్లి, హైటెక్‌సిటీ, తిరుమలగిరి, మారేడుపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. పలు చోట్ల వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.


## ప్రజలకు హైడ్రా కమిషనర్ కీలక సూచన

**హైదరాబాద్-నవభూమి:** భారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అవసరమైతే తప్పా.. బయటకు రావద్దని హైదరాబాద్ నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. బుధవారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షాలు కురవనున్నాయంటూ వాతావరణ శాఖ తెలిపిందని.. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు.బుధవారం హైదరాబాద్‌లో రంగనాథ్ మాట్లాడుతూ.. ఎంతటి విపత్తు ఎదురైనా.. వాటిని ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ అధికారుల సమన్వయంతో పని చేస్తున్నామని ఆయన వివరించారు. అలాగే లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు వస్తే.. ప్రజలను రక్షించేందుకు బోట్స్‌తో సహా అన్నింటిని సిద్ధం చేశామని చెప్పారు.

## అజార్ కు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ కాంగ్రెస్ లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు నేతల వ్యాఖ్యలు పార్టీకి సమస్యగా మారుతున్నాయి. అటు బీసీ రిజర్వేషన్ల అంశంతో ప్రతిపక్షాలను ఆత్మరక్షణలోకి నెట్టాలని రేవంత్ వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో జూబ్లీహిల్స్ బై పోల్ పార్టీకి ప్రతిష్ఠాత్మకంగా మారింది. ముగ్గురు మంత్రులకు బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ ఇక్కడ అభ్యర్థి విషయంలో కొత్త సమీకరణాలు తెర మీదకు తెస్తున్నారు. ఈ సమయంలోనే అజార్ ఢిల్లీ కేంద్రంగా నేరుగా హైకమాండ్ తో మంత్రాంగం ఆసక్తి కరంగా మారుతోంది. ఉప ఎన్నిక వేళ ముఖ్యమంత్రి రేవంత్ ఆలోచన ఒక విధంగా ఉంటే.. పార్టీ నేతలు మరోలా వ్యవహరిస్తున్నారు. కొద్ది రోజులుగా కాంగ్రెస్ లో కొందరు నేతల వ్యవహార శైలి పార్టీకి సమస్యలు తెచ్చి పెడుతోంది. రేవంత్ కు ఇప్పుడు జూబ్లీహిల్స్ బై పోల్ లో గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఇప్పటికే మంత్రులు వివేక్, పొన్నం, తుమ్మలకు ఉప ఎన్నిక బాధ్యతలు అప్పగించారు. కంటోన్మెంట్ తరహాలోనే జూబ్లీ హిల్స్ లోనూ గెలుపు సాధించాలని నిర్దేశించారు. ఇక్కడ ఎంఐఎం పోటీ విషయం కీలకంగా మారుతోంది.

# హైదరాబాద్‌లో మరో స్టీల్ బ్రిడ్జి



**(1వపేజీ తరువాయి)**ఫ్లైఓవర్‌ను నిర్మిస్తున్నారు. చంచల్‌గూడలోని ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ నుంచి సైదాబాద్, ఐఎస్ సదన్ మీదుగా యాదగిరి థియేటర్ వరకు ఈ ఫ్లైఓవర్ నిర్మించనున్నారు. 2.58 కిలోమీటర్ల పొడవుతో, నాలుగు లేన్లతో, రెండు వైపులా రాకపోకలకు వీలుగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 620 కోట్లు. ఈ ఫ్లైఓవర్ పూర్తయితే ఆయా ప్రాంతాల్లో వాహన రాకపోకలు సులభతరం కానున్నాయి.
పనులను పరిశీలించిన కమిషనర్ కర్ణన్.. ప్రాజెక్టు నాణ్యతతో పాటు వేగాన్ని కూడా పాటించాలని సూచించారు. ఫ్లైఓవర్‌కు అవసరమైన భూసేకరణ ప్రక్రియలో జాప్యం జరగకుండా వెంటనే పరిష్కరించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఫ్లైఓవర్ పనులను మార్చి 2026 గడువులోగా పూర్తి చేస్తామని చెప్పారు. అనంతరం, కమిషనర్ దబీర్‌పురా ప్రాంతంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. వర్షాకాలంలో మురుగునీరు నిలవకుండా నాలాలు, కాలువల ద్వారా సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కాగా, ఏడాదిన్నర క్రితం ఇందిరా పార్క్ - వీఎస్టీ స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసింది. దీనికి నాయని నర్సింహా రెడ్డి స్టీల్ బ్రిడ్జిగా నామకరణం చేశారు. ఇందిరా పార్క్ నుండి వీఎస్టీ వరకు నిర్మించారు. ఇది వీఎస్టీ, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్ నగర్, ఇందిరా పార్క్ చౌరస్తాల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. ఈ బ్రిడ్జి దక్షిణ భారతదేశంలోనే అతి పొడవైన స్టీల్ బ్రిడ్జిగా గుర్తింపు పొందింది. అంతేకాకుండా, ఇది మెట్రో రైలు మార్గం పైన నిర్మించిన మొట్టమొదటి బ్రిడ్జి కూడా. దీని పొడవు దాదాపు 2.81 కిలోమీటర్లు కాగా.. నల్గొండ చౌరస్తా-ఒవైసీ జంక్షన్ స్టీల్ ఫ్లైఓవర్ 2.58 కిలోమీటర్లు. ఇది రెండో పొడవైన స్టీల్ బ్రిడ్జిగా నిలవనుంది.

### బోల్తా పడ్డ లిక్కర్ లారీ.. లక్షల విలువ చేసే
# బీర్లు నేలపాలు.. ఎక్కడంటే




**హైదరాబాద్-నవభూమి:**మన దగ్గర రోడ్డు ప్రమాదాలు చాలా కామన్ అయ్యాయి. నిత్యం ఏదో చోట ప్రమాదం జరుగుతూనే ఉంటుంది. ఈ ప్రమాదాల వల్ల కొన్ని సార్లు ప్రాణ నష్టం సంభవిస్తే.. మరి కొన్ని సార్లు ఆస్తి నష్టం వాటిల్లుతుంది. ఇక కొన్ని ప్రమాదాలు జరిగినప్పుడు చోటు చేసుకునే పరిణామాలు చూస్తే.. మనుషుల్లో మానవత్వం పూర్తిగా చచ్చిపోయింది అనిపించక మానదు. కూరగాయలు, సరుకులు, మద్యం బాటిళ్ల తీసుకెళ్తున్న వాహనాలకు ప్రమాదం జరిగితే.. గాయపడ్డ వారిని కాపాడే బదులు అందినకాడికి చేత బుచ్చుకుని వెళ్లిపోదామని చూసే వారే అధికంగా ఉంటారు. తాజాగా ఈ కోవకు చెందిన ప్రమాదం ఒకటి వెలుగులోకి వచ్చింది. లక్షల రూపాయల విలువ చేసే బీర్లను తరలిస్తున్న లిక్కర్ లారీ బోల్తా పడింది. ఈప్రమాదం ఎక్కడ జరిగిందంటే..సిద్దిపేట-హనుమకొండ ప్రధాన రహదారిపై బుధవారం తెల్లవారుజామున ఒక యాక్సిడెంట్ చోటు చేసుకుంది. సుమారు 25 లక్షల రూపాయల విలువైన బీరు బాటిళ్లతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. బుధవారం తెల్లవారుజామున.. కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల దగ్గర ఈ లిక్కర్ లారీ కల్వర్టును ఢీకొట్టింది. ఈఘటనలో లారీ బోల్తా పడింది. సంగారెడ్డి నుండి హనుమకొండ డిపో-1కు బీర్లను తరలిస్తుండగా ఈ ఘటన జరిగింది. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు.ప్రమాదం జరిగిన లారీలో సుమారు రూ. 25 లక్షల విలువైన లిక్కర్ బాటిల్స్ ఉన్నాయని అంచనా వేస్తున్నా రు.లారీ డ్రైవర్ బాలు దాస్, క్లీనర్ నరేష్ ఇద్దరూ ఈ ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డారు. వారికి గాయాలు కూడా కాలేదని తెలిసింది. అయితే లారీ డ్రైవర్ బాలు దాస్ నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. లిక్కర్ లారీ బోల్తా పడిందని తెలిస్తే.. ఇక జనాలు ఎలా ఎగబడతారో తెలిసిందే కదా. దీంతో పోలీసులు లిక్కర్ బాటిల్స్ చోరీకి గురికాకుండా చూడటం కోసం లారీ చుట్టూ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లలేదు కానీ.. భారీగా ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలా లిక్కర్ లారీలు బోల్తా పడ్డ సంఘటనలు వెలుగు చూశాయి. ఇక కొన్ని రోజుల క్రితం సంతూర్ సబ్బుల లారీ బోల్తా పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ప్రమాదంలో గాయపడ్డ లారీ డ్రైవర్‌ను కాపాడాల్సింది పోయి సబ్బుల కోసం జనాలు ఎగబడ్డారు.

## బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన బాలకృష్ణ

**(1వపేజీ తరువాయి**తెలుగు రాష్ట్రాల్లో తాను ఎక్కడ నుంచి పోటీచేసినా గెలుపు ఖాయం అంటున్నారు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ . ఓ అభిమాని నినాదాలు చేయడంతో వెంటనే బాలయ్య స్పందించి ఈ వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్.. అమరావతిలో కొత్త క్యాన్సర్ కేర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు బసవతారకం ఆస్పత్రి ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తుళ్లూరు దగ్గర భూమి పూజ చేశారు. ఈ వేడుకకు పలువురు మంత్రులు, ప్రముఖులు హాజరయ్యారు. రాజధాని అమరావతిలో అత్యాధునిక క్యాన్సర్ కేర్ క్యాంపస్‌ను బసవతారకం హాస్పిటల్ నిర్మిస్తోంది. ఈ మేరకు తుళ్లూరు సమీపంలో భూమి పూజ జరిగింది. ఈ క్రమంలో కొందరు అభిమానులు బాలయ్యను చూసిన ఉత్సాహంలో నినాదాలు చేశారు. బాలయ్య హిందూపురం అడ్డా అనడంతో వెంటనే బాలయ్య సీరియస్‌గా స్పందించారు. 'అడ్డా ఏంటయ్యా అడ్డా.. హిందూపురం మాత్రమే కాదు.. ఆంధ్ర టు తెలంగాణ ఎక్కడ నిలబడ్డా గెలుస్తాను.. ఆంధ్ర, తెలంగాణ అడ్డా మనదే' అన్నారు. ఆ వెంటనే చిన్న స్మైల్ ఇచ్చారు.. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అంతలో కోపంగా కనిపించిన బాలయ్య.. వెంటనే చిన్న నవ్వుతో కూల్ అయ్యారు.బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి అనేక అవార్డులు వచ్చాయని బాలకృష్ణ అన్నారు. ఇది లాభాపేక్ష లేని ఆస్పత్రి అని.. దాతల సహాయంతో ఆస్పత్రి నడుస్తోందన్నారు బాలకృష్ణ. హైదరాబాద్‌లో ఆస్పత్రి నిర్మాణం ఎన్నో కష్టాల తర్వాత పూర్తయిందని ఆయన గుర్తు చేశారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి రోగులకు సేవ చేసినందుకు గుర్తింపుగా చాలా అవార్డులు వచ్చాయి. దేశంలోనే ఇది మంచి క్యాన్సర్ ఆస్పత్రిగా పేరు తెచ్చుకుందన్నారు. ఈ ఆస్పత్రి డబ్బు సంపాదన కాకుండా.. దాతలు సహాయం చేయడం వల్ల నడుస్తోంద్నారు. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమయ్యాయని.. 2019లో శంకుస్థాపన చేసిన ఈ ఆస్పత్రి పనులు గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆగిపోయాయన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ పనులు మొదలయ్యాయన్నారు. కోడెల శివప్రసాద్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాత్రి వర్షం కురిసినా, అనుకున్న సమయానికే పనులు ప్రారంభించామని..వర్షం రూపంలో దేవుడు ఆశీర్వదించాడన్నారు.

అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు సమీపంలో 21 ఎకరాల్లో బసవతారకం క్యాన్సర్ కేర్ క్యాంపస్ నిర్మాణం ప్రారంభించనున్నారు. ఇక్కడ క్యాన్సర్ చికిత్స, పరిశోధనలు చేస్తారు.. రోగుల కోసం ప్రత్యేక సదుపాయాలు ఉంటాయి. ఈ క్యాంపస్‌లో వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు ఉంటుంది.. చికిత్స కోసం ఇంటిగ్రేటెడ్ కేర్ మోడల్‌ను ఏర్పాటు చేస్తారు. మొదటి దశలో 500 పడకలతో ఆంకాలజీ సేవలు అందిస్తారు.. దీని కోసం రూ.750 కోట్లు ఖర్చు చేయనున్నారు. 2028 నాటికి సర్జరీలు కూడా మొదలు పెట్టాలని భావిస్తున్నారు. రెండో దశలో పడకల సంఖ్యను 1000కి పెంచుతారు. ప్రత్యేక విభాగాలు, పరిశోధన విభాగాలు ఏర్పాటు చేస్తారు.

## ఏపీలో కొత్త జిల్లాలు, మండలాలపై కీలక ప్రకటన..!!



**అమరావతి-నవభూమి:**ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు పైన కసరత్తు చేస్తోంది. జిల్లాలు.. మండలాల ఏర్పాటుతో పాటుగా పేర్ల మార్పు అంశం పైన చర్చ జరుగుతోంది. ఇందు కోసం అభిప్రాయ సేకరణ.. నివేదిక కోసం నియమించిన మంత్రివర్గ ఉప సంఘం పని మొదలు పెట్టింది. పలువురి నుంచి సూచనలు స్వీకరించింది. కొన్ని జిల్లాల పేర్లు పైన వినతులు వచ్చాయి. కాగా.. జిల్లాల పర్యటనలు చేయాలని నిర్ణయించారు. కీలక నిర్ణయం జిల్లాల పునర్విభజన పై మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయింది. జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్లు మార్పుల చేర్పులపై చర్చ చేసింది. ఏడుగురు మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాల సరిహద్దులు,పేర్లు పై ప్రజల వినతుల స్వీకరించాలని నిర్ణయించారు. అదే సమయంలో ప్రజానిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలనూ పరిగణన లోకి తీసుకుని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిసైడ్ అయ్యారు. పరిపాలన సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. 0:19 కొత్తగా ఆరు జిల్లాలు ఇక, రాష్ట్రంలో 6 కొత్త జిల్లాలు ఏర్పడనున్నాయి. ప్రతిపాదిత కొత్త జిల్లాలుగా పలాస, అమరావతి, మార్కాపురం, గూడూరు, మదనపల్లె, రాజంపేట మారనున్నట్లు తెలిసింది. ఇందులో ఒకట్రెండు స్థానాల్లో మార్పులు, చేర్పులు ఉండొచ్చు. గత వైసిపి పాలనలో కొన్ని జిల్లాల పేర్లు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు, మండలాల విలీనంతోపాటు భౌగోళిక అంశాల ఎంపిక ప్రక్రియ లోప యిష్టంగా జరిగిందని కూటమి ప్రభుత్వం పలు సందర్భాల్లో విమర్శించింది. తాము అధికారంలోకి వస్తే లోపాలను సరిచేస్తామని సిఎం చంద్రబాబు ఎన్నికల పర్యటనల్లో హామీనిచ్చిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగానే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ నెల 6న జరిగిన మంత్రివర్గ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా లోపాలను సరిచేసి, సూచనలతో కూడిన నివేదికను నెలలోగా ఇవ్వాలని సిఎం ఆదేశించారు. సంక్రాంతి వేళ దీంతో, ఈ రోజు జరిగిన సమావేశంలో జిల్లా , రెవెన్యూ డివిజన్ , మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకున మార్పులు చేర్పులపై ఫోకస్ చేయాలని డిసైడ్ అయ్యారు. ఏపీ విభజన వేళ 13 జిల్లాల గా ఉన్న సమయంలో 26 జిల్లాలు గా మార్చిన సమయంలో కొందరి అభ్యంతరాలు పట్టించుకోలేదని ఫిర్యాదులు అందాయి. కొన్ని తొందరపాటు నిర్ణయాలు. ఒత్తిడి వల్ల ప్రజలకు అనుకూలంగా జరగలేదని మంత్రి అనగాని చెప్పుకొచ్చారు. మండలాల నుంచి సరైన ఏక్సెస్ ఆదాయ మార్గాలపై నిర్ణయం తీసుకునే విధంగా జరిగిందని చెప్పారు. ఈ నెల 29 30 తేదీల్లో వివిధ జిల్లాల్లో జీవోఎం పర్యటన చేస్తుందని ప్రకటించారు. వచ్చే జనవరి తర్వాత సరి హద్దులు..జిల్లా మార్పులు... ఉంటాయని వెల్లడించారు. సెప్టెంబర్ 2 వరకు వినతులు ఇవ్వచ్చని మంత్రి ప్రకటించారు. ప్రతి జిల్లాలో మంత్రి వర్గ ఉప సంఘం పర్యటిస్తుందని చెప్పారు.

## హెచ్-1బీ లాటరీకి గుడ్ బై?

**(1వపేజీ తరువాయి)**బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది.ప్రస్తుతం ప్రతి ఏటా 85,000 హెచ్-1బీ వీసాలను అమెరికా జారీ చేస్తోంది. దరఖాస్తులు భారీ సంఖ్యలో వస్తుండటంతో, కంప్యూటరైజ్డ్ ర్యాండమ్ లాటరీ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. ఈ విధానం వల్ల ఏ ఒక్క కంపెనీకి పక్షపాతం చూపకుండా నిష్పక్షపాతంగా ఎంపిక జరుగుతుందని భావిస్తున్నారు. అయితే, ఈ విధానాన్ని మార్చాలని అమెరికా ప్రభుత్వం భావిస్తోంది.కొత్త ప్రతిపాదన ప్రకారం, ఇకపై లాటరీ పద్ధతిని పక్కనపెట్టి, ఉద్యోగానికి లభించే వేతనం ఆధారంగా హెచ్-1బీ వీసాలను కేటాయిస్తారు. అంటే, అత్యధిక జీతం ఆఫర్ చేసే ఉద్యోగాలకే వీసాలు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గతంలో ట్రంప్ హయాంలో ప్రతిపాదించిన నిబంధనలనే మళ్లీ తెరపైకి తెస్తున్నట్టు తెలుస్తోంది. ఆగస్టు 8న 'ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యులేటరీ అఫైర్స్' ఈ ప్రతిపాదనను క్లియర్ చేయడంతో, త్వరలోనే దీనిపై బహిరంగ ప్రకటన వెలువడే అవకాశం ఉంది.ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, అమెరికాలోని టెక్ కంపెనీలు అధిక నైపుణ్యం, అధిక జీతాలు కలిగిన విదేశీ నిపుణులను మాత్రమే నియమించుకోవాల్సి వస్తుంది. దీనివల్ల అమెరికాలో ప్రారంభ స్థాయి (ఎంట్రీ-లెవల్) ఉద్యోగాలు స్థానిక అమెరికన్లకే దక్కుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, ఇదే సమయంలో అమెరికా విశ్వవిద్యాలయాల్లో చదువు పూర్తిచేసుకున్న విదేశీ విద్యార్థులకు, తక్కువ జీతంతో కెరీర్ ప్రారంభించాలనుకునే వారికి హెచ్-1బీ వీసా పొందడం దాదాపు అసాధ్యంగా మారనుంది.ఈ మార్పులు చేయడానికి కాంగ్రెస్ ఆమోదం అవసరం లేదు. వీసాల సంఖ్య (85,000)ను మార్చనంత వరకు, డీహెచ్ఎస్, యూఎస్‌సీఐఎస్ వంటి సంస్థలు నేరుగా కొత్త నిబంధనలను నోటిఫై చేసే అధికారం కలిగి ఉంటాయి. వ్యాపార వర్గాలు, వలసదారుల హక్కుల సంఘాలు గతంలోనే ఈ విధానాన్ని వ్యతిరేకించాయి. ఈ మార్పులు అమలైతే హెచ్-1బీ వీసా ఆశావహులపై తీవ్ర ప్రభావం చూపడం ఖాయం.

## ఈడీ విచారణకు హాజరైన నటి మంచు లక్ష్మి

**(1వపేజీతరువాయి)**హాజరై తమ వివరణ ఇచ్చారు. వారిని సైతం అధికారులు సుమారు 4 నుంచి 5 గంటల పాటు విచారించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నమోదైన ఐదు వేర్వేరు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు చేస్తోంది. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్-1867ను ఉల్లంఘించి, అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించారన్న ఆరోపణలతో సుమారు 29 మంది నటులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసింది.గతంలో విచారణకు హాజరైనప్పుడు, తాము కేవలం చట్టబద్ధంగా అనుమతి పొందిన ఆన్‌లైన్ స్కిల్-బేస్డ్ గేమ్‌లను మాత్రమే ప్రమోట్ చేశామని రానా, విజయ్ దేవరకొండ చెప్పినట్లు తెలిసింది. మరోవైపు, తాను ఒక గేమింగ్ యాప్‌నకు ప్రచారం చేసినప్పటికీ, మనస్సాక్షి అంగీకరించక ఎలాంటి పారితోషికం తీసుకోలేదని ప్రకాశ్ రాజ్ ఈడీకి వివరించారు. ఈ కేసులో మరికొంత మంది సెలబ్రిటీలను కూడా ఈడీ విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## త్వరలో మోదీ అమెరికా టూర్

**(1వపేజీ తరువాయి)**ట్రంప్ సమావేశం సాధ్యం కావాలంటే కొన్ని కీలక అంశాలపై పురోగతి సాధించాల్సి ఉంది. మొదటిది, భారతదే శం-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పం దంలో పురోగతి సాధించడం. వ్యవసా యం పాల ఉత్పత్తుల రంగాలను అమెరి కాకు తెరవడానికి భారతదేశం సుముఖత చూపకపోవడంతో ఈ ఒప్పందం నిలిచి పోయింది. ' ఈ వాణిజ్య ప్రతిష్టం భన మధ్య, ట్రంప్ భారతదేశంపై 25% సుం కం విధించారు. రష్యా నుండి చమురు కొనుగోళ్లను కొనసాగించినం దుకు అదనంగా మరో 25% సుంకాన్ని విధించడంతో మొత్తం సుంకం 50%కి చేరింది. ట్రంప్ విధించిన ఈ 50% సుంకాల్లో సగం ఆగస్టు 7న అమలులోకి వచ్చాయి. మిగిలినవి ఆగస్టు 27న అమలులోకి రానున్నాయి.

## పులివెందుల, ఒంటిమిట్టలో అరాచకం

**(1వపేజీ తరువాయి)**జనం ఓట్లేస్తారన్న నమ్మకం ఉంటే ఎన్నికలు రద్దు చేసి, కేంద్ర బలగాల ఆధ్వర్యంలో తిరిగి ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలన్నారు. నిన్న టీడీపీ మాజీ ఎంపీ గరికపాటి రామ్మోహనరావుకు సమీప బంధువైన అనంతపురం డీఐడీ కోయ ప్రవీణ్ ఈ రెండు జడ్పీటీసీ ఉపఎన్నికల విషయంలో పచ్చ చొక్కా వేసుకున్న కార్యకర్తలా వ్యవహరించారని జగన్ ఆరోపించారు. చంద్రబాబు మాట వినకపోతే పదుల సంఖ్యలో అధికారులు పోస్టింగ్ లు లేకుండా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తనకు అనుకూలమైన డీఐజీల ఆధ్వర్యంలో అవినీతి చేయిస్తున్నారన్నారు. మాఫియా బెల్ట్ షాపులు, అక్రమ ఇసుక, మట్టి మాఫియా, పేకాట క్లబ్బులు నడిపించేది వీరేనన్నారు. పులివెందుల, ఒంటిమిట్టలోని పలు గ్రామాల్లో ఓటర్లు ఓట్లు వేయకుండా పోలీసులు ఎలా అడ్డుకున్నారో, ఓటరు స్లిప్పుల్ని చింపేశారో మహిళలు ఆరోపిస్తున్న వీడియోల్ని జగన్ ఈ సందర్భంగా ప్రదర్శించారు. అలాగే ఓట్లు వేయనివ్వాలంటూ మహిళలు పోలీసుల కాళ్లు పట్టుకున్న వీడియోల్ని సైతం ప్రదర్శించారు. కనంపల్లెలో ఓట్లు గల్లంతాయ్యాయని, తాము ఓటు వేయలేకపోయామంటూ మహిళలు ఆందోళన చేస్తున్న వీడియోను కూడా జగన్ చూపించారు. పులివెందుల జడ్పీటీసీ అభ్యర్థి హేమంత్ రెడ్డిని ఇంటి నుంచి కూడా బయటికి రానివ్వని దృశ్యాల్ని కూడా జగన్ ప్రదర్శించారు.

## తెలంగాణ రాజకీయాల్లోకి బాలకృష్ణ ఎంట్రీ..?


**(1వపేజీ తరువాయి)**ప్రముఖులు ముందుకొస్తే పార్టీ మళ్లీ పూర్వ వైభవం పొందుతుందని కొందరు విశ్లేషిస్తున్నారు. జై బాలయ్య అన్న అబిమాని..ఎన్టీఆర్ ఉగ్రరూపం" బాలకృష్ణ వ్యాఖ్యలు ఆయనకున్న ఆత్మ విశ్వాసాన్ని, ప్రజల్లో ఆయనకు ఉన్న అపారమైన అభిమానాన్ని సూచిస్తున్నాయని అభిమానులు అంటున్నారు. అయితే, ఈ వ్యాఖ్యలు ఏ సందర్భంలో చేశారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. భవిష్యత్తులో బాలకృష్ణ తెలంగాణ రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొంటారాఅనేది చూడాలి.


## ఏపీకి కేంద్రం వరం తెలంగాణాకు శాపం

**(1వపేజీ తరువాయి)**అనుమతులు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. మరికాసేపట్లో హైదరాబాద్ లో దంచికొట్టనున్న భారీవర్షం.. బయటకు రాకండి! కేంద్రం రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి విఘాతాలు కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టుబడిదారుల కు ఎటువంటి సందేశం ఇవ్వాలని అనుకుంటుందో చెప్పాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు .కేంద్రం తీసుకుంటున్న ఇటువంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి విఘాతాలుగా మారుతున్నాయని, తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని ఆయన అన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్
గురువారం
14 । ఆగస్టు । 2025

## రెజ్లర్ సుశీల్ కుమార్ బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు





**న్యూఢిల్లీ-నవభూమి:** ఒలింపిక్ పతక విజేత, రెజ్లర్ సుశీల్ కుమార్) బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియం వద్ద జరిగిన మర్డర్ కేసులో రెజ్లర్ సుశీల్ జైలుశిక్ష ఎదుర్కొంటున్నారు. మాజీ జూనియర్ జాతీయ రెజ్లింగ్ చాంపియన్ సాగర్ ధన్‌కర్ మర్డర్ కేసులో సుశీల్ కుమార్‌పై ఆరోపణలు ఉన్నాయి. మార్చి 4వ తేదీన ఈ కేసులో ఢిల్లీ హైకోర్టు సుశీల్‌కు బెయిల్ మంజూరీ చేసింది. అయితే జస్టిస్ సంజయ్ కరోల్, ప్రశాంత్ కుమార్ మిశ్రాలకు చెందిన సుప్రీం ధర్మాసనం ఆ బెయిల్‌ను రద్దు చేసింది. మరో వారం లోగా సుశీల్ సరెండర్ కావాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఓ ప్రాపర్టీ విషయంలో రెజ్లర్ల మధ్య వివాదం చెలరేగింది. మే 2021లో ధన్‌కర్‌పై సుశీల్ కుమార్‌తో పాటు ఇతరులు దాడి చేశారు. ఆ ఘటనలో ధన్‌కర్‌కు చెందిన ఇద్దరు స్నేహితులు గాయపడ్డారు. పోస్టుమార్టం నివేదిక ప్రకారం ధన్‌కర్ తలకు తీవ్రగాయమైంది.

## కర్రీ పఫ్‌లో పాము పిల్ల.. యజమాని నిర్లక్ష్యానికి మహిళ ఏం చేసిందంటే?



**మహబూబ్‌నగర్-నవభూమి:** చాలామంది జనాలు జంక్ ఫుడ్ తినడానికే ఇష్టప డుతూ ఉంటారు. బయటకు వెళ్లారంటే చాలు బయట ఉండే రెస్టారెంట్లలో,బేకరీలలో ఏదో ఒక ఫుడ్ తినకుండా ఇంటికి రారు. కానీ బయట ఉండే ఫుడ్ ని ఏ విధంగా తయారు చేస్తున్నారో కొన్ని కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో అప్పుడప్పుడు చక్కర్లు కొడుతూ ఉంటాయి.ఆ వీడియోలు చూస్తే అసలు మనం తినే ఫుడ్ ఇంత చెత్తగా ఉంటుందా..?ఇంత దరిద్రంగా తయారు చేస్తారా? అని చాలామంది మాట్లాడుకుంటూ ఉంటారు. అయినా సరే బేకరీ దగ్గరికి, రెస్టారెంట్ దగ్గరికి వెళ్లినప్పుడు మాత్రం వారి ప్రాణం అటువైపు లాగుతుంది.ఎన్ని చెప్పినా.. ఎన్ని చేసినా.. ఎన్నిసార్లు హాస్పిటల్ పాలైనా సరే బయటికి వెళ్తే కచ్చితంగా ఏదో ఒక జంక్ ఫుడ్ తినాల్సిందే..అయితే చాలామంది యూత్ బేకరీలో ఉండే ఎగ్ పఫ్, కర్రీ పఫ్ లు తినడానికి ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు.కానీ ప్రస్తుతం ఈ వీడియో చూస్తే మాత్రం కర్రీ పఫ్ తినాలంటేనే ఒళ్ళు జలదరించి పోవడమే కాదు భయం కూడా పుడుతుంది. ఎందుకంటే తాజాగా ఓ బేకరీ లోని కర్రీ పఫ్ లో పాము పిల్ల వచ్చింది.. ఇక అసలు విషయం ఏమిటంటే.. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఓ బేకరీలో శ్రీశైల అనే మహిళ వెదర్ చల్ల చల్లగా ఉంది అని, తన ఇంటికి వెళ్లేటప్పుడు ఎగ్ పఫ్ లను,కర్రీ పఫ్‌లను తీసుకొని వెళ్ళింది. ఇంటికి వచ్చాక పిల్లలతో కలిసి వాటిని ఎంతో ఇష్టంగా తింటున్న వేళ కర్రీ పఫ్‌లో పాము పిల్ల బయటపడింది. అంతే ఆ కర్రీ పఫ్‌లో పాము పిల్లను చూడడంతోనే ఆ కుటుంబం షాక్ అయిపోయింది. ఇంకా నయం దీన్ని తినలేదు అని ఊపిరి పీల్చుకున్నారు. ఒకవేళ తింటే వారి పరిస్థితి ఎలా ఉండేదో ఊహించవచ్చు. తొలి ఆస్పత్రికి భూమి పూజ అయితే కర్రీ పఫ్ ని ఎక్కడైతే తీసుకువచ్చిందో ఆ బేకరీ దగ్గరికి వెళ్లి మీరు తయారుచేసిన కర్రీ పఫ్‌లో పాము పిల్ల వచ్చింది. ఇంత నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారు అని సమాచారం ఇవ్వగా.. ఆ బేకరీ యాజమాన్యం వాళ్లకు ఎలాంటి రిప్లై ఇవ్వకపోవడంతో పాటు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారట. దాంతో ఆ కుటుంబం వెంటనే స్థానికంగా ఉండే పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఆ బేకరీపై ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నారు. ఇక కర్రీ పఫ్ లో పాము పిల్ల ఉన్న వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది.ఈ వీడియో చూసిన చాలా మంది జనాలు బయట ఫుడ్ తినాలంటేనే భయంగా ఉంది..ఫుడ్ తయారు చేసేవారు మరీ ఇంత నిర్లక్ష్యంగా ఉంటారా అంటూ మండి పడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఆ కుటుంబం ఈ విషయాన్ని ముందుగానే గ్రహించి ప్రాణాలతో బయటపడింది. లేకపోతే ఏం జరిగేదో ఏమో అంటూ మాట్లాడుకుంటున్నారు. అయితే ఇలా బయట నుంచి ఆర్డర్ చేసుకున్న ఫుడ్ లో అలాగే రెస్టారెంట్లో, బేకరీలో ఇలాంటి సంఘటనలు ఇప్పటికే ఎన్నోసార్లు చూశాం. బొద్దింక,బల్లి వంటివి తినే ఆహారంలో ఉన్నట్టు ఎన్నో వీడియోలు నెట్టింట్లో వైరల్ అవుతూ ఉంటాయి. కానీ ఎన్నిసార్లు ఇలాంటి విషయాలు వెలుగులోకి వచ్చినా కూడా బయట ఫుడ్ తినే వాళ్ళు అస్సలు ఆలోచించరు అని చెప్పవచ్చు.

## టారిఫ్ వివాదాల నడుమ మోడీ అమెరికా పర్యటన కథేంటి?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇండియా-అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు ఇటీవల కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఈ టారిఫ్ వివాదాల నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వచ్చే నెల అమెరికా పర్యటనకు సన్నద్ధమవుతున్నారని ఢిల్లీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించగలదని, అలాగే భవిష్యత్తులో వాణిజ్య సంబంధాలను మెరుగుపరచగలదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. - వాణిజ్య ఉద్రిక్తతలకు కారణాలు భారత్ అమెరికా మధ్య సుంకాల వివాదం ఇటీవల ముదిరింది. అమెరికా ప్రభుత్వం భారతీయ దిగుమతులపై కఠినమైన టారిఫ్‌లను విధించడం ఈ ఉద్రిక్తతలకు ప్రధాన కారణం. గతంలో ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాయి. అయితే, ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఈ సంబంధాలను దెబ్బతీశాయి. దీనికి అదనంగా భారతదేశం రష్యాతో కొనసాగిస్తున్న సంబంధాలు కూడా అమెరికా ప్రభుత్వ ఆగ్రహానికి కారణమయ్యాయి. ఈ అంశాలన్నీ వాణిజ్య ఉద్రిక్తతలకు దారితీశాయి. అంచనాలు ప్రధాని కార్యాలయ వర్గాల ప్రకారం, మోడీ సెప్టెంబర్ చివరి వారంలో అమెరికాలో జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొననున్నారు. ఈ పర్యటనలో ఆయన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. అయితే ఈ సమావేశం జరగడం ఇరు దేశాల మధ్య జరగనున్న ఉన్నత స్థాయి వాణిజ్య చర్చల ఫలితంపై ఆధారపడి ఉంటుందని తెలుస్తోంది. ఈ చర్చలు విజయవంతమైతే, ఇరు దేశాల నాయకుల సమావేశం వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించవచ్చు. ఇతర అంశాలు ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని సంఘటనలు కూడా ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రభావితం చేశాయి. పుల్వామా దాడి అనంతరం భారత్ పాకిస్తాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణను తాను సాధించానని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత ప్రభుత్వం ఖండించడం ఒక ఉదాహరణ. ఈ సంఘటన కూడా సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపింది. అంతర్జాతీయ అంశాలను పరిశీలిస్తే, ఆగస్టు 15న ట్రంప్ - రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరగనున్న సమావేశం ఫలితం కూడా మోడీ పర్యటనపై ప్రభావం చూపనుంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ రాజకీయాల్లో జరిగే పరిణామాలు కూడా ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపు తాయి.పర్యటన యొక్క ప్రాముఖ్యత ఈ వాణిజ్య ఉద్రిక్తతల నడుమ, ఇరు దేశాల శక్తివంతమైన నాయకులైన మోడీ - ట్రంప్ సమావేశం చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సమావేశం ద్వారా ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలు తగ్గి, వాణిజ్య సంబంధాలు మెరుగుపడ తాయని విశ్లేషకులు ఆశిస్తున్నారు. ఇది ఈ ఏడాది మోడీకి రెండో అమెరికా పర్యటన. ఫిబ్రవరిలో ఆయన ట్రంప్‌ను కలిసిన విషయం తెలిసిందే. ఈ పర్యటనలో మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో సహా ఇతర అంతర్జాతీయ నాయకులను కూడా కలిసే అవకాశం ఉంది. ఈ సమావేశాల ద్వారా భారతదేశం తన అంతర్జాతీయ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవచ్చని భావిస్తున్నారు.

# 'హరిజన' పదం వాడకంపై నిషేధం.. ఇకపై ఏమని పిలవాలంటే?



**భువనేశ్వర్-నవభూమి:** ప్రజలకు మరింత గౌరవప్రదమైన, రాజ్యాంగబద్ధమైన భాషను ప్రోత్సహించడానికి ఒడిశా ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇకపై అన్ని ప్రభుత్వ కమ్యూనికేషన్లలో, అధికారిక పత్రాలలో 'హరిజన' అనే పదాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. దీనికి బదులుగా ఆంగ్లంలో 'షెడ్యూల్డ్ కాస్ట్' ఒడియా, ఇతర జాతీయ భాషల్లో 'అనుసూచిత జాతి' అనే పదాలను మాత్రమే ఉపయోగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కొత్త మార్గదర్శకాలు ఆగస్టు 12వ తేదీ నుంచే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.మహాత్మా గాంధీ స్వయంగా హరిజన్ అనే పదాన్ని ఉపయోగించినప్పటికీ.. కాలక్రమేణా ఈ పదం గౌరవప్రదమైనదిగా కాకుండా, కొంతమందికి కించపరిచేదిగా మారిపోయింది. దీంతో పలు సంఘాలు ఈ పదాన్ని అధికారికంగా తొలగించాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ డిమాండ్లను పరిగణనలోకి తీసుకున్న ఒడిశా మానవ హక్కుల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ఆధారంగా.. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు గౌరవం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది.ఈ నిషేధం కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాలేదు. అన్ని ప్రభుత్వ విభాగాలకు జారీ చేసిన లేఖలో ప్రభుత్వం ఈ నిర్ణయం పరిధిని స్పష్టంగా వివరించింది. ముఖ్యంగా అధికారిక రికార్డులు, లావాదేవీలు, కుల ధృవీకరణ పత్రాలు, ప్రచురణలు, పబ్లికేషన్స్, ప్రభుత్వ సంస్థలు, విద్యా సంస్థల పేర్లు, ఇతర అధికారిక కమ్యూనికేషన్స్ అన్నింటిలోనూ ఈ మార్పు ఉండబోతుంది. అలాగే అధికారులు, ఉద్యోగులందరూ ఈ కొత్త నిబంధనలను పాటించాలని.. ఇప్పటికే ఉన్న పత్రాలలో అవసరమైన మార్పులు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఆదేశాలను పాటించినట్లుగా నివేదికను కూడా సమర్పించాలని స్పష్టం చేసింది.ఎస్సీ అభివృద్ధి, మైనార్టీలు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కమిషనర్ కమ్ సక్రెటరీ జారీ చేసిన లేఖ ప్రకారం.. సర్కారు ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం.. హరిజన పదానికి బదులుగా, షెడ్యూల్డ్ కులం, అనుసుచి జాతి పదాలను వాడాలని సూచించింది. అయితే సర్కారు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ ఇలాంటి ఆదేశాలను జారీ చేసింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం 1982లోనే దళితులను ఉద్దేశించి 'హరిజన్' అనే పదాన్ని వాడకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు ఇచ్చింది.

2013లో కూడా ఇలాంటి ఆదేశాలనే పునరుద్ఘాటించింది. ఒడిశా శాసనసభ కూడా ఈ పదం వాడకాన్ని నిషేధిస్తూ తీర్మానం చేసింది.ఈ చర్యలన్నీ సమాజంలో కులం ఆధారంగా వివక్షను తొలగించి, అందరికీ సమాన గౌరవం లభించాలనే లక్ష్యంతోనే తీసుకున్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 షెడ్యూల్డ్ కులాలను నిర్వచించింది. కాబట్టి ఆ రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించే విధంగా ఈ కొత్త నిర్ణయం ఉందని ప్రభుత్వం పేర్కొంది. ఈ చర్యతో ఒడిశాలో అధికారిక భాష మరింత గౌరవప్రదంగా మారనుంది.

# పాకిస్థాన్‌కు గూఢచర్యం

## మిస్సైల్ రహస్యాలు లీక్ చేసిన డీఆర్‌డీఓ మేనేజర్



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రక్షణకు సంబంధించిన కీలక సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్న ఒక గూఢచారిని రాజస్థాన్‌లో పోలీసులు అరెస్టు చేశారు. జైసల్మేర్‌లోని డీఆర్‌డీఓ గెస్ట్ హౌస్‌కు మేనేజర్‌గా పని చేస్తున్న మహేంద్ర ప్రసాద్ అనే కాంట్రాక్ట్ ఉద్యోగిని.. పాకిస్థాన్‌కు చెందిన గూఢచార సంస్థ ఐఎస్ఐకి దేశ రహస్యాలను లీక్ చేస్తున్నాడనే ఆరోపణలతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్ట్ దేశ రక్షణ వ్యవస్థలలోని భద్రతా లోపాలను మరోసారి బహిర్గతం చేసింది.పోలీసుసు, సీఐడీ ఇంటెలిజెన్స్ యూనిట్‌కు ముందుగానే అందిన సమాచారం ఆధారంగా ఈ అరెస్ట్ జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజస్థాన్ సీఐడీ ఇంటెలిజెన్స్ దేశ వ్యతిరేక, విధ్వంసక కార్యకలాపాలపై నిఘా పెంచిందని సీఐడీ ఐజీ డాక్టర్ విష్ణుకాంత్ తెలిపారు. ఈ సమయంలోనే.. ఉత్తరాఖండ్?కు చెందిన 32 ఏళ్ల మహేంద్ర ప్రసాద్‌పై అనుమానాలు మొదలు అయ్యాయన్నారు. అతడు సోషల్ మీడియా ద్వారా నిరంతరం పాకిస్థానీ గూఢచార అధికారి ఒకరితో సంప్రదింపులు జరుపుతున్నట్లు గుర్తించామని చెప్పారు. ముఖ్యంగా మహేంద్ర ప్రసాద్ తన సోషల్ మీడియాలో స్నేహితులతో ముచ్చటించే నెపంతో పాకిస్థానీ హ్యాండ్లర్‌తో చాట్ చేస్తూ.. కీలక సమాచారాన్ని షేర్ చేస్తున్నట్లు తెలుసుకున్నామన్నారు.ఉత్తరాఖండ్?లోని అల్మోరా పాల్యున్‌కు చెందిన మహేంద్ర ప్రసాద్.. డీఆర్?డీఓ శాస్త్రవేత్తలు, భారత సైనికాధికారుల కదలికలకు సంబంధించిన సమాచారాన్ని పాక్ ఏజెంట్లకు చేరవేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ముఖ్యంగా అతను పని చేస్తున్న చందన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ఒక అత్యంత కీలకమైన సైనిక స్థావరం. ఇక్కడే క్షిపణులు, ఇతర ఆయుధాల పరీక్షలు జరుగుతాయి. అటువంటి కీలకమైన ప్రదేశానికి వచ్చే శాస్త్రవేత్తలు, అధికారులు ఎప్పుడు వస్తున్నారు, ఎప్పుడు వెళ్తున్నారు వంటి సమాచారాన్ని పాకిస్థాన్‌కు అందించడం ద్వారా అతను దేశ భద్రతకు పెను ప్రమాదం సృష్టించాడు.మహేంద్ర ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్న తర్వాత అతడి మొబైల్ ఫోన్‌ను విశ్లేషించగా.. అందులో పాకిస్థానీ హ్యాండ్లర్‌తో జరిగిన సంభాషణలు, పంపించిన సమాచారం సాక్ష్యాలు లభించాయి. ఈ ఆధారాల ఆధారంగానే పోలీసులు అతడిని అరెస్ట్ చేసి అధికారికంగా గూఢచర్యం కేసు నమోదు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో ఇంకెవరికైనా సంబంధం ఉందా, భద్రతా ఉల్లంఘన ఏ మేరకు జరిగింది అనే అంశాలపై అధికారులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. త్వరలోనే ఈ కేసుకు సంబంధించిన పూర్తి విషయాలను తెలుసుకుంటామని వివరిస్తున్నారు.

## భారతీయులను వెలివేయడమే.. బ్రిటన్ కఠిన నిర్ణయం



**న్యూఢిల్లీ-నవభూమి:** బ్రిటన్‌లో నేరాలకు పాల్పడి శిక్ష పడిన విదేశీయులను స్వదేశానికి తిప్పి పంపేందుకు ఆ దేశం అనుసరిస్తున్న కఠిన విధానం 'డిపోర్ట్ నౌ, అపీల్ లేటర్' జాబితాలోకి భారత్ కూడా చేరింది. ఈ కొత్త విధానం కింద, కోర్టులు శిక్ష విధించిన వెంటనే నేరస్థులను వారి స్వదేశాలకు తరలిస్తారు. ఆ తర్వాత వారు స్వదేశం నుంచే తమ అపీళ్లను వీడియో ద్వారా దాఖలు చేయవచ్చు. గతంలో ఐదు దేశాలకు మాత్రమే ఈ విధానం అమలులో ఉండేది. ఇప్పుడు ఆ సంఖ్యను 23కి పెంచారు. ఇందులో భారత్ కూడా ఒక భాగం.ఓ దేశం వింత వ్యవహారం.. బ్రిటన్ హోం మంత్రి యూవెట్ కూపర్ దీనిపై మాట్లాడుతూ గతంలో విదేశీ నేరస్థులు అపీళ్ల సాకుతో బ్రిటన్‌లో నెలలు, సంవత్సరాల తరబడి ఉండిపోయేవారని, దీనివల్ల ప్రభుత్వానికి భారీగా ప్రజాధనం వృథా అయ్యేదని చెప్పారు. ఈ కొత్త చర్యతో ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆమె తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం అపీళ్లను తిరస్కరిస్తే, ఖైదీలు తమ స్వదేశం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అపీలు విచారణలో పాల్గొనవచ్చని ఆమె స్పష్టం చేశారు. అక్రమంగా పనిచేస్తున్న భారతీయుల అరెస్టు తొలి ఆస్పత్రికి భూమి పూజ బ్రిటన్‌లో అక్రమ వలసదారులపై ప్రభుత్వం చేపట్టిన కఠిన చర్యలలో భాగంగా అనుమతులు లేకుండా పనిచేస్తున్న ఐదుగురు భారతీయులను అరెస్టు చేశారు. దేశవ్యాప్తంగా డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తున్న వందలాది మందిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బ్రిటన్ హోం శాఖ ప్రకారం.. గత నెల 20 నుంచి 27 వరకు నిర్వహించిన దాడుల్లో 1,780 మంది అనుమతులు లేకుండా పనిచేస్తున్న వారిని అడ్డుకున్నారు. వీరిలో 280 మంది అక్రమ వలసదారులు, శరణార్థులు ఉన్నారు. పశ్చిమ లండన్‌లోని హిల్లింగ్డన్‌లో జరిగిన దాడుల్లో ఏడుగురు భారతీయులను అదుపులోకి తీసుకోగా, వారిలో ఐదుగురు సరైన అనుమతులు లేకుండా పనిచేస్తున్నారని అధికారులు గుర్తించారు. బ్రిటన్ సరిహద్దు భద్రత, శరణార్థుల మంత్రి యాంజెలా ఈగల్ మాట్లాడుతూ అక్రమంగా పనిచేసేవారు దేశ భద్రతకు ప్రమాదకరమని, అందుకే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అక్రమ వలసలను అరికట్టడానికి కంపెనీలు తమ సిబ్బందికి సరైన అనుమతులు ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని ప్రభుత్వం కోరుతోంది. ఈ చర్యలు అక్రమ వలసలను నియంత్రించడంలో సహాయపడతాయని బ్రిటన్ ప్రభుత్వం ఆశిస్తోంది.

# అలా అయితే పక్కన బెడతాం

◆ బిహార్ ఓటర్ల జాబితా సవరణపై ఈసీకి సుప్రీం షాక్!



**న్యూఢిల్లీ-నవభూమి:** బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలేలా ఉంది. ఈ అంశంపై విచారణ కొనసాగిస్తోన్న సర్వోన్నత న్యాయస్థానం.. ఈసీకి పరోక్షంగా వార్నింగ్ ఇచ్చింది. ఈ సవరణ ప్రక్రియ చట్టవిరుద్ధమని తేలితే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి రెండు నెలల ముందు పక్కనపెట్టాల్సి వస్తుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. పౌరసత్వాన్ని నిర్ధారించడానికి బీహార్ ఓటర్ల నుంచి గుర్తింపు పత్రాలను కోరిన ఈసీ చర్యలకు ఈ విధంగా ప్రతిస్పందించింది. పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ.. 'పౌరసత్వాన్ని నిర్ధారించడానికి ఈసీకి రాజ్యాంగ లేదా చట్టపరమైన అధికారం లేదు అన్నారు. 'ఐదు కోట్ల మంది పౌరసత్వాన్ని అనుమానించే వ్యవస్థ ఉండకూడదు' అని పేర్కొన్నారు. ఈసీపై ప్రతిపక్షాలు ఈ విషయంలో యుద్ధం ప్రకటించిన సంగతి తెలిసిందే."పౌరసత్వం అనేది భారత ప్రభుత్వం ముఖ్యంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోకి వస్తుంది.. వారు ( ఎన్నికల కమిషన్ ) పౌరసత్వాన్ని నిర్ణయించడానికి ఆధార్ సరిపోదని అంటున్నారు... కానీ పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం ఈసీకి లేదు... గుర్తింపును మాత్రమే నిర్ధారించుకోవాలని కోర్టు చెప్పింది... కానీ ఐదు కోట్ల మంది పౌరసత్వాన్ని అనుమానిస్తున్నారు.. పౌరసత్వానికి పోలీసుగా ఉండటం ఈసీ పనికాదు.. " అని అభిషేక్ మను సింఘ్వీ వాదించారు.ఈ సమయంలో జోక్యం చేసుకున్న ధర్మాసనంలో న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్... పౌరసత్వానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తే... ఓటర్ల జాబితా నుంచి పౌరులు కాని వారిని మినహాయించడం ఈసీ పరిధిలోది' అని ఎత్తి చూపారు. దీనికి సింఘ్వీ "'అవును! (నేను పౌరుడిని కాకపోతే) నాకు పౌరసత్వం లభించే వరకు నన్ను (ఓటర్ జాబితాలో చేరకుండా) అడ్డుకోవచ్చు... కానీ నేను ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉంటే... ఈసీ ఎలా నిర్ణయిస్తుంది?' అని సింఘ్వీ బదులిచ్చారు. ధర్మాసనం స్పందిస్తూ.. 'ఐదు కోట్ల మంది ఓటర్లను చెల్లనివిగా ప్రకటిస్తే... మేము ఇక్కడ ఎందుకు కూర్చున్నట్టు' అని వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టవిరుద్ధమని నిర్ధారణ అయితే వెంటనే నిలిపివేస్తామని ధర్మాసనం తేల్చిచెప్పింది. దీనికి ముందు ఆర్జేడీ లీడర్ మనోజ్ ఝా తరఫున ప్రముఖ లాయర్ కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో బతికున్న 12 మందిని చనిపోయినట్టు చూపిందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనికి ఈసీ తరఫున లాయర్ రాకేశ్ ద్వివేదీ బదులిస్తూ..ఈ ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని వాదించారు. ఇటువంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని ఆయన అన్నారు. ప్రస్తుతం విడుదల చేసింది ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు.దీంతో వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఈసీకి ధర్మాసనం సూచించింది. సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఉన్న ఓటర్లు ఎందరు? గతంలో మరణాల సంఖ్యబీ ఇప్పుడు మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు సంధించే అవకాశం ఉందని తెలిపింది. ఈసీపై ఆరోపణలు చేస్తోన్న ప్రతిపక్షాలకు సుప్రీంకోర్టు వ్యాఖ్యలు పెద్ద ఊరట. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల ఎన్నికల కమిషన్‌పై ఆటమ్ బాంబు పేల్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరితంగా బీజేపీ గెలిచిందని, ఇందుకు ఈసీ కుట్రలు చేసిందని ఆరోపించారు. ఇప్పుడు బిహార్‌లోనూ గెలవడానికి అదే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

## ఇంటి పెరట్లో కుమారుడి అస్థిపంజరం.. తండ్రే హంతకుడు



**బెంగళూరు-నవభూమి:** కర్ణాటక హసన్‌జిల్లాలో ఓ కేసు మిస్టరీ వీడింది. రెండేండ్ల క్రితం అదృశ్యమైన 32 ఏండ్ల యువకుడి ఆచూకీని పోలీసులు గుర్తించారు. తండ్రే కుమారుడిని హతమార్చి ఇంటి పెరట్లో పాతిపెట్టినట్లు గుర్తించారు. ఈ మేరకు ఘటనాస్థలి వద్ద తవ్వకాలు జరిపి యువకుడి అస్థిపంజరాన్ని వెలికితీశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హసన్ జిల్లా సాంతెబసవనహల్లి గ్రామంలో గంగాధర్ అనే వ్యక్తి ఆర్థిక వివాదాల కారణంగా తన కుమారుడు రఘు (32)ని 2022లో పదునైన వస్తువుతో కొట్టి హతమార్చాడు. ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని ఇంటి పెరట్లో పాతిపెట్టాడు. అప్పటి నుంచి రఘు ఎవరికీ కనిపించలేదు. ఈ ఏడాది ఆగస్టు 1న తండ్రి గంగాధర్ మరణించాడు. అయితే, తండ్రి అంత్యక్రియలకు కొడుకు హాజరుకాకపోవడంతో బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. ఆ తర్వాత జరిగిన కర్మకాండలకు కూడా రఘు రాలేదు. దీంతో బంధువులు రఘు తమ్ముడు రూపేష్‌ను గట్టిగా ప్రశ్నించారు. దీంతో రూపేష్ అసలు విషయం బయటపెట్టాడు. తన తండ్రే అన్నను చంపి పెరట్లో పాతిపెట్టినట్లు చెప్పాడు.దీంతో బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూపేష్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు, స్థానిక అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని తవ్వకాలు జరిపారు. ఈ క్రమంలో ఇంటి పెరట్లో రఘు అస్థిపంజరాన్ని వెలికితీశారు. అనంతరం దాన్ని పరీక్షల కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో రఘు మాజీ బీఎమ్‌టీసీ ఉద్యోగి అని తేలింది. క్రికెట్ బెట్టింగ్‌లు, పేకాటలో భారీగా డబ్బులు పోగొట్టుకున్నట్లు తెలిసింది.ఉద్యోగం కోల్పోయిన తర్వాత స్వగ్రామానికి తిరిగొచ్చిన రఘు.. అప్పులు తీర్చేందుకు తండ్రిని డబ్బుల కోసం వేధించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ విషయంలో తండ్రీకొడుకులమధ్య వాగ్వాదం చోటు చేసుకుందని, అది తారాస్థాయికి చేరినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆగ్రహంతో గంగాధర్ పదునైన ఆయుధంతో రఘుపై దాడి చేయడంతో అతడు మరణించినట్లు పోలీసులు భావిస్తున్నారు. నేరాన్ని దాచిపెట్టేందుకు మృతదేహాన్ని పెరట్లో పాతిపెట్టినట్లు గుర్తించారు. ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా ఈ కేసులో తండ్రే హంతకుడని పోలీసులు తేల్చారు. గంగాధర్ బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి హత్యకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం దర్యాప్తు వేగవంతం చేశారు.

### ఏపీ, ఒడిశా, లక్నో మెట్రోలకు నిధులు

# హైదరాబాద్ మెట్రోకు మొండిచేయి

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత మంగళవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పలు రాష్ట్రాల్లో ప్రాజెక్ట్‌లకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా సెమీ కండక్టర్ తయారీ యూనిట్‌ను కేటాయించింది. అలాగే ఒడిశా, పంజాబ్‌లలోనూ ఈ యూనిట్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మూడు రాష్ట్రాల్లో ప్రాజెక్ట్‌ల కోసం మొత్తం రూ.4,594 కోట్ల నిధులను కేటాయించింది. అలాగే, ఉత్తర్ ప్రదేశ్ రాజధాని నగరం లక్నోలో మెట్రో రైలు విస్తరణకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. లక్నో మెట్రో ఫేజ్ 1బికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ. 5,801 కోట్లను మంజూరు చేసింది. ఈ దశలో మొత్తం 11.65 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం చేపట్టనున్నారు.అలాగే ఈశాన్య రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్‌లో కొత్తగా హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్ ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. 700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు కోసం రూ. 8,146 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆరేళ్లలో పూర్తి చేయాలని గడువు నిర్దేశించారు. అయితే, ఉత్తర్ ప్రదేశ్, ఏపీ, ఒడిశా, పంజాబ్‌లో కొత్త ప్రాజెక్ట్‌లు, వాటిని నిధులను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్న కేంద్ర క్యాబినెట్.. తెలంగాణకు మాత్రం మొండిచెయి చూపింది. క్యాబినెట్‌లో హైదరాబాద్ మెట్రో విస్తరణ ఊసే ఎత్తకపోవడం గమనార్హం. దీని గురించి తెలంగాణ ప్రభుత్వం పలుసార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. అయినా కూడా మోదీ సర్కారు పట్టించుకోలేదు.దీనిపై సోషల్ మీడియాలో పలువురు నెటిజన్లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ ఒలకబోస్తోందని, బీజేపీకి రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలు ఉన్నా పార్లమెంట్‌లో కనీసం తెలంగాణ గురించి మాట్లాడటం లేదని మండిపడుతున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ గురించి కేంద్రం పట్టించుకోకపోవడం విచారకరమని విమర్శిస్తున్నారు. పొరుగు రాష్ట్రం ఏపీకి కొత్తగా ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం నిధులు ఇచ్చిన కేంద్రం.. తెలంగాణను చిన్న చూపు చూస్తోందని ఆరోపణలు చేస్తున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇప్పటికైనా తెలంగాణ ఎంపీలు హైదరాబాద్ మెట్రో విస్తరణ గురించి నిలదీయాలని కోరుతున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 | హైదరాబాద్ | గురువారం | 14 । ఆగస్టు । 2025



# గూగుల్ క్రోమ్‌ను కొంటాం: పర్‌ప్లెక్సిటీ సంచలన ఆఫర్




**న్యూఢిల్లీ-నవభూమి:** టెక్ ప్రపంచంలో ఓ సంచలన పరిణామం చోటుచేసుకుంది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన వెబ్ బ్రౌజర్ గూగుల్ క్రోమ్‌ను కొనుగోలు చేసేందుకు కృత్రిమ మేధ (ఏఐ) స్టార్టప్ పర్‌ప్లెక్సిటీ ముందుకొచ్చింది. భారత సంతతికి చెందిన అరవింద్ శ్రీనివాస్ నేతృత్వంలోని ఈ సంస్థ, క్రోమ్ కోసం ఏకంగా 34.5 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 3.02 లక్షల కోట్లు) ఆఫర్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గూగుల్ సంస్థ ప్రస్తుతం అమెరికా ప్రభుత్వ యాంటీ-ట్రస్ట్ ఆరోపణల కారణంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. బ్రౌజర్ మార్కెట్‌లో గుత్తాధిపత్యాన్ని అడ్డుకునేందుకు క్రోమ్‌ను విక్రయించాలని అమెరికా న్యాయ విభాగం సూచిస్తున్న తరుణంలో, పర్‌ప్లెక్సిటీ ఈ భారీ ఆఫర్‌తో రంగంలోకి దిగింది. తమ కంపెనీ విలువ కంటే దాదాపు రెట్టింపు మొత్తాన్ని ఆఫర్ చేయడం ఈ స్టార్టప్ సాహసాన్ని తెలియజేస్తోంది. ఈ ఒప్పందానికి అవసరమైన నిధులను బయటి పెట్టుబడిదారుల ద్వారా సమీకరించనున్నట్లు పర్‌ప్లెక్సిటీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ దిమిత్రి షెవెలెంకో వెల్లడించారు. బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం, పలువురు ఇన్వెస్టర్లు ఈ డీల్‌కు పూర్తి ఆర్థిక సహాయం అందించేందుకు ఇప్పటికే అంగీకరించారు. ఈ ఆఫర్‌ను ధ్రువీకరించిన పర్‌ప్లెక్సిటీ, ఒప్పందం విజయవంతమైతే క్రోమ్‌లో కొన్ని కీలక మార్పులు చేయబోమని స్పష్టం చేసింది. క్రోమ్ కోర్ ఇంజిన్ అయిన 'క్రోమియం'ను ఓపెన్ సోర్స్‌గానే కొనసాగిస్తా మని, దాని అభివృద్ధికి ఏటా 3 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతామని హామీ ఇచ్చింది. ముఖ్యంగా, వినియోగదారుల ఆందోళనలను తొలగి స్తూ బ్రౌజర్‌లో డిఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా గూగు ల్‌నే ఉంచుతామన్నారు.

# బోధనకు ప్రాధాన్యమిచ్చే విధానాలపై దృష్టి పెట్టాలి

ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థ గత రెండు దశాబ్దాలుగా అనేక మార్పులు, సంస్కరణలు, పథకాల అమలుతో నిరంతర పరివర్తనలో ఉంది. ప్రభుత్వాలు మారినా, విద్యను సమాన హక్కుగా అందించాలనే లక్ష్యం కాగితాలపై మాత్రం అద్భుతంగా రాసి ఉన్నా, వాస్తవంలో అమలులో పలు లోపాలు స్పష్టమవుతున్నాయి. ముఖ్యంగా, ఇటీవల సంవత్సరాలలో ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యబోధన కంటే బోధనేతర కార్యక్రమాలే ఎక్కువ ప్రాధాన్యం పొందుతున్నాయి. ఇది విద్యా ప్రమాణాలను క్షీణింపజేస్తూ, ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తుపై మబ్బులు కమ్ముతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు చెప్పడం కంటే, వివిధ ప్రభుత్వ పథకాల అమలు, సమీక్షా సమావేశాలు, సర్వేలు, జాతీయ స్థాయి పోటీలు, శిక్షణా కార్యక్రమాలు, పరిశీలనా మాడ్యూళ్లు, ప్రగతి నివేదికల తయారీ వంటి పనుల్లో ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారు. ఉదాహరణకు ు లిజాతీయ పఠనోద్యమంలి, లిమన బడి %-% నాడు నేడులి, లిజాతీయ పథకాల అమలులి, లిఒకేషనల్ శిక్షణలులి, లిఅభ్యాస పరీక్షలులి, లిపబ్లిక్ రివ్యూ మీటింగ్‌లులి వంటి కార్యక్రమాలు తరచుగా జరుగుతుండటంతో, విద్యా బోధన సమయం గణనీయంగా తగ్గిపోతోంది. పదో తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తిచేయడానికి కనీసం తొమ్మిది నెలల పాఠ్యబోధన అవసరం. కానీ, మధ్యలో తరచూ జరిగే ఈ బోధనేతర కార్యక్రమాల కారణంగా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను సమయానికి పూర్తిచేయలేకపోతున్నారు. ఫలితంగా, పరీక్షలకు ముందు తక్షణ సిలబస్ పూర్ణత కోసం తొందరపాటు పద్ధతులు అనుసరించాల్సి వస్తోంది. ఇది విద్యార్థుల మౌలిక అవగాహన, విశ్లేషణా సామర్థ్యాలను దెబ్బతీస్తోంది.

ఇక ప్రైవేట్ పాఠశాలల్లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. అక్కడ ప్రధాన లక్ష్యం బోధనే. ప్రభుత్వం నిర్వహించే పథకాల అమలుకు ఉపాధ్యాయులను తరలించడం లేదా తరగతులను భంగం కలిగించడం వంటి సమస్యలు ఉండవు. ప్రైవేట్ పాఠశాలల్లో బోధన సమయానికి, సిలబస్ పూర్తికి, పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ ఉంటుంది. ఫలితంగా అక్కడ ఉత్తీర్ణత శాతం, విద్యా ప్రమాణాలు, పోటీ పరీక్షల విజయాలు ఎక్కువగా ఉంటాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ పోటీలో వెనుకబడడం సహజమే. ఇది కేవలం పాఠశాలల నాణ్యత సమస్య మాత్రమే కాదు, సమాన విద్యావకాశాల సూత్రానికి వ్యతిరేకం కూడా. ఒకవైపు అధికారులు ప్రైవేట్ పాఠశాలలను తనిఖీలు చేస్తూ, లి"బోధన తప్ప ఇతర కార్యక్రమాలు ఉండకూడదు"లి అనే నియమాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. మరొకవైపు, అదే నియమాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రం వర్తింపజేయడం లేదు. ఇది స్పష్టమైన ద్వంద్వ వైఖరి. సమాన విద్యా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ ప్రభుత్వమే తన పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలను అధికంగా మోపడం అనేది ప్రజా విద్యకు చేసిన అన్యాయం. ఉపాధ్యాయులపై విద్యా బోధనతో పాటు పరిపాలనా పనులు, సర్వేలు, శిక్షణలు, పథకాల ప్రచారం వంటి అదనపు బాధ్యతలు మోపడం వల్ల వారి బోధన సమయం క్షీణిస్తుంది. దీని ఫలితం ...1. విద్యార్థులు పాఠ్యాంశాలను పూర్ణంగా గ్రహించలేకపోవడం.

2. పరీక్షలకు ముందు తొందరపాటు రివిజన్ వల్ల లోతైన అవగాహన కోల్పోవడం.

3. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి తగ్గిపోవడం.

విద్యార్థుల మౌలిక విద్యను మెరుగుపరచాలంటే బోధన సమయాన్ని కాపాడడం అత్యవసరం. దీనికోసం ప్రభుత్వం కింది చర్యలు తీసుకోవాలి:

- ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యబోధన సమయాన్ని లిలికనీసం 80%లిలి హామీ ఇవ్వడం.
- బోధనేతర కార్యక్రమాలను వారాంతం లేదా సెలవు దినాల్లో నిర్వహించడం.
- పరిపాలనా పనుల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించడం.
- ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ ఇవ్వడం కానీ అది తరగతి సమయాన్ని భంగం కలిగించకుండా చూడడం.
- సిలబస్ పూర్తి, పాఠశాల ఫలితాలు, విద్యార్థుల మౌలిక నైపుణ్యాలను పర్యవేక్షించే ప్రత్యేక విభాగం ఏర్పాటు.

అభివృద్ధి చెందిన దేశాల్లో బోధన సమయ పరిరక్షణను అత్యంత కఠినంగా అమలు చేస్తారు. ఉదాహరణకు ు ఫిన్లాండ్‌లో ఉపాధ్యాయులకు పాఠశాల సమయానికి మించి పరిపాలనా పనులు అప్పగించరు. జపాన్‌లో పాఠశాలల్లో విద్యా బోధనతో పాటు నైపుణ్యాభివృద్ధి, నైతిక పాఠాలు కూడా సమయపట్టికలో భాగమవుతాయి. ఈ దేశాల్లో విద్యా ప్రమాణాలు ఎత్తుగా ఉండటానికి ప్రధాన కారణం బోధన సమయానికి ఇచ్చే ప్రాధాన్యం. ప్రభుత్వ విధానాలపై ఒత్తిడి తేవడంలో తల్లిదండ్రులు, విద్యా సంఘాలు, సమాజం కీలక పాత్ర పోషించాలి. తల్లిదండ్రులు పాఠశాలల్లో బోధనకు అంతరాయం కలిగించే కార్యక్రమాలపై ప్రశ్నించాలి. స్థానిక సంఘాలు పాఠశాలల ప్రగతి సమీక్షల్లో భాగమై, బోధన ప్రమాణాలపై దృష్టి పెట్టాలి. ప్రస్తుత పరిస్థితులు మారకపోతే, ప్రభుత్వ పాఠశాలల నాణ్యత క్రమంగా పడిపోతూ, ప్రజలు పూర్తిగా ప్రైవేట్ పాఠశాలలవైపు మొగ్గుతారు. ఇది సామాజిక అసమానతను మరింత పెంచుతుంది. లి"బడి బడిలా ఉండదు చదువు చదువులా ఉండదు"లి అన్న మాట వాస్తవమవుతుంది. ప్రభుత్వ పాఠశాలల ఉనికిని కాపాడుకోవాలంటే, బోధన సమయాన్ని పరిరక్షించడం, ఉపాధ్యాయులపై బోధనేతర కార్యక్రమాల భారం తగ్గించడం తప్పనిసరి. విద్యార్థుల భవిష్యత్తు కేవలం సర్టిఫికెట్లతో కాదు, పటిష్టమైన మౌలిక విద్యతోనే మెరుగుపడుతుంది.

# వంట నూనెలతో ఆరోగ్యం

## ఏది మంచిది? ఏది మానుకోవాలి?



మన ఆహారంలో వంట నూనె కీలక పాత్ర పోషిస్తుంది. భారతీయ కుటుంబాలలో రోజువారీ వంటలో సగటున ఒక వ్యక్తి 20%-%35 గ్రాముల నూనెను వినియోగిస్తున్నట్లు 2023లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఐసిఎంఆర్-ఎన్ఐఎన్) నివేదిక తెలిపింది. అయితే, నూనె రకం, తయారీ విధానం, వినియోగ పరిమాణం ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపుతాయి. అధికంగా రిఫైన్ చేసిన నూనెలు, ట్రాన్స్ ఫ్యాట్స్ కలిగిన నూనెలు లేదా పదే పదే వేడి చేసిన నూనెల వాడకం గుండె జబ్బులు, టైప్-2 మధుమేహం, ఊబకాయం కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) హెచ్చరిస్తోంది. శరీరానికి మోనో అన్‌సాచ్యురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు (ఎంయూఎఫ్ఏ), పోలీ అన్‌సాచ్యురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు (పీయూఎఫ్ఏ), ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ ఆమ్లాలు సమతుల్య నిష్పత్తిలో అవసరం. డబ్ల్యూహెచ్‌ఓ మరియు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సిఫారసుల ప్రకారం, రోజువారీ శక్తిలో 20%-%30% మాత్రమే కొవ్వుల నుండి రావాలి, ఇందులో సాచ్యురేటెడ్ ఫ్యాట్స్ 10% కంటే తక్కువ, ట్రాన్స్ ఫ్యాట్స్ 1% కంటే తక్కువ ఉండాలి. ఒకే రకం నూనెను నిరంతరం వాడటం కంటే వివిధ నూనెలను మార్చి వాడటం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆలివ్ నూనె సుమారు 73% ఎంయూఎఫ్ఏ, 11% పీయూఎఫ్ఏ, 14% సాచ్యురేటెడ్ ఫ్యాట్స్, 130 మిల్లీగ్రాములు ఒమేగా-3, 14 మిల్లీగ్రాములు విటమిన్-ఈ కలిగి గుండె ఆరోగ్యానికి ఉత్తమమని, ఎల్డిఎల్ (చెడు) కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని హార్వర్డ్ టి. హెచ్. చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధ్యయనాలు నిర్ధారించాయి. రైస్ బ్రాన్ నూనెలో 47% ఎంయూఎఫ్ఏ, 33% పీయూఎఫ్ఏ, 20% సాచ్యురేటెడ్ ఫ్యాట్స్, 300 మిల్లీగ్రాములు ఒమేగా-3, 32 మిల్లీగ్రాములు విటమిన్-ఈ ఉండి, ఒరిజనాల్ అనే యాంటీఆక్సిడెంట్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. సన్‌ఫ్లవర్ నూనెలో 20% ఎంయూఎఫ్ఏ, 66% పీయూఎఫ్ఏ, 14% సాచ్యురేటెడ్ ఫ్యాట్స్, 50 మిల్లీగ్రాములు ఒమేగా-3, 41 మిల్లీగ్రాములు విటమిన్-ఈ ఉండి చర్మ ఆరోగ్యం, రక్తప్రసరణకు సహాయపడుతుంది.

సాఫ్‌ఫ్లవర్ నూనెలో 12% ఎంయూఎఫ్ఏ, 75% పీయూఎఫ్ఏ, 13% సాచ్యురేటెడ్ ఫ్యాట్స్, 70 మిల్లీగ్రాములు ఒమేగా-3, 34 మిల్లీగ్రాములు విటమిన్-ఈ ఉండి గుండె ఆరోగ్యానికి మంచిది. నువ్వుల నూనెలో 41% ఎంయూఎఫ్ఏ, 43% పీయూఎఫ్ఏ, 16% సాచ్యురేటెడ్ ఫ్యాట్స్, 40 మిల్లీగ్రాములు ఒమేగా-3, 45 మిల్లీగ్రాములు విటమిన్-ఈ ఉండి ఎముకల బలం, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ఉపయోగపడుతుంది. కొబ్బరి నూనెలో 6% ఎంయూఎఫ్ఏ, 2% పీయూఎఫ్ఏ, 92% సాచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఉండి, మీడియం-చైన్ ట్రైగ్లిసరైడ్స్ (ఎంసిటిఎస్) తక్షణ శక్తిని అందించినా అధిక సాచ్యురేటెడ్ ఫ్యాట్స్ కారణంగా పరిమితంగా వాడాలని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సూచిస్తుంది. వేరుశెనగ నూనెలో 48% ఎంయూఎఫ్ఏ, 34% పీయూఎఫ్ఏ, 18% సాచ్యురేటెడ్ ఫ్యాట్స్, 100 మిల్లీగ్రాములు ఒమేగా-3, 19 మిల్లీగ్రాములు విటమిన్-ఈ ఉండి గుండె ఆరోగ్యానికి, స్థానిక ఆహార అలవాట్లకు అనుకూలంగా ఉంటుంది.

సోయాబీన్ నూనెలో 24% ఎంయూఎఫ్ఏ, 58% పీయూఎఫ్ఏ, 18% సాచ్యురేటెడ్ ఫ్యాట్స్, 680 మిల్లీగ్రాములు ఒమేగా-3, 17 మిల్లీగ్రాములు విటమిన్-ఈ ఉండి మెదడు, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. భారతదేశంలో వంట నూనెల వినియోగం పెరుగుతుండటంతో గుండె సంబంధిత వ్యాధులు, హైపర్‌టెన్షన్ వంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయి. 2024లో విడుదలైన ఒక హైపర్‌టెన్షన్ నివేదిక ప్రకారం పట్టణ భారతీయులలో 30%-%35%, గ్రామీణ భారతీయులలో 20%-%25% మంది గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. అనారోగ్యకర నూనెలు, అధికంగా వేయించిన ఆహారం ఈ సమస్యలకు ముఖ్య కారణాలలో ఒకటిగా ఉన్నాయని ఇండియన్ హార్ట్ జర్నల్ నిర్ధారించింది. ఐసిఎంఆర్-ఎన్ఐఎన్ 2023 సర్వే ప్రకారం 50-60% కుటుంబాలు ఒకే రకం నూనెను దీర్ఘకాలంగా వాడుతున్నాయి, దీని వల్ల ఒమేగా-3, ఒమేగా-6 నిష్పత్తి అసమతుల్యం అవుతోంది. అలాగే, సుమారు 20%-%30% కుటుంబాలు వాడిన నూనెను మళ్లీ వేడి చేస్తున్నాయి. ఈ ప్రక్రియ ట్రాన్స్ ఫ్యాట్స్ ఏర్పడటానికి దారితీసి, గుండె జబ్బులు మరియు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ యొక్క ఈట్ రైట్ ఇండియా ఉద్యమం, 2025 నాటికి ఆహార ఉత్పత్తులలో ట్రాన్స్ ఫ్యాట్స్‌ను పూర్తిగా తొలగించే లక్ష్యాన్ని పెట్టుకుంది. ఈ లక్ష్యం, డబ్ల్యూహెచ్‌ఓ యొక్క రిప్లేస్ కార్యక్రమంతో సమానంగా ఉంది. కాబట్టి కోల్డ్ ప్రెస్డ్ లేదా ఎక్స్‌ట్రా వర్జిన్ నూనెలను ఎంచుకోవడం, 2%-%3 రకాల నూనెలను మార్చి వాడటం, మళ్లీ వేడి చేయకపోవడం ఆరోగ్య రక్షణకు అత్యవసరం. ఉదాహరణకు ఒమేగా-3 అధికంగా ఉండే ఫ్లాక్స్‌సీడ్ నూనెను ఆహారంలో చేర్చడం ఒమేగా-3, ఒమేగా-6 నిష్పత్తిని సమతుల్యం చేస్తుంది.

వ్యక్తిగత ఆరోగ్య స్థితి, ఆహార అలవాట్ల ఆధారంగా పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం. నూనెను జాగ్రత్తగా ఎంచుకోండి, గుండెను ఆరోగ్యంగా కాపాడండి!

**మహమ్మద్ అక్బర్**
**జర్నలిస్ట్, నవభూమి ప్రతినిధి మహబూబాబాద్**



# మహిళల భద్రత - సామాజిక బాధ్యత



రాష్ట్రంలో మహిళల భద్రత, సంక్షేమం అనేది కేవలం ప్రభుత్వమే చూసుకోవలసిన ఒక విధి కాదు. ఇది యావత్ సమాజం కలిసికట్టుగా ముందుకు వచ్చి భుజాన వేసుకోవాల్సిన అత్యంత ప్రాధాన్యమైన అంశం. కుటుంబం, విద్యాసంస్థలు, ఉద్యోగ ప్రదేశాలు, రహదారులు, ప్రయాణ వాహనాలు ు ఎక్కడైనా మహిళలు స్వేచ్ఛగా, భయపడి కాకుండా, ఆత్మగౌరవంతో జీవించగల వాతావరణం ఏర్పరచడం మనందరి బాధ్యత. ప్రస్తుతం సమాజంలో మహిళలు సాధిస్తున్న విద్యా, ఉపాధి, వ్యాపార, రాజకీయ, సాంస్కృతిక పురోగతికి తగిన రక్షణ కల్పించకపోతే, ఆ అభివృద్ధి యొక్క అర్థం సగం మాత్రమే నెరవేరుతుంది. ఒకవైపు ప్రభుత్వం, మరోవైపు మహిళా కమిషన్, మహిళా సంఘాలు అనేక చర్యలు తీసుకుంటున్నా, రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హింసాత్మక ఘటనలు, లైంగిక దాడులు, వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇది మనకు ఒక చేదు వాస్తవాన్ని చూపిస్తుంది ు చట్టాలు, సంస్థలు ఉన్నా, ప్రజల మనస్తత్వం మారకపోతే భద్రతా వలయం అసంపూర్ణంగానే మిగిలిపోతుంది. చచచ నేటి పరిస్థితి ..ఒక భయానక ప్రతిబింబంసంస్కృతి, సంప్రదాయాల పుట్టినిల్లు అని గర్వించుకునే దేశంలో కూడా మహిళలు రోజువారీగా అనేక రకాల ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై నడుస్తున్నప్పుడు, బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు, కార్యాలయంలో పనిచేస్తున్నప్పుడు, పాఠశాలల్లో చదువుకుంటున్నప్పుడు ు ఎక్కడైనా అసభ్య ప్రవర్తన, వేధింపులు, లైంగిక దాడులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తోంది. కేవలం బహిరంగ ప్రదేశాలు మాత్రమే కాదు, కొన్నిసార్లు ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య కూడా భయంతో, నిగ్రహంతో ఉండాల్సిన పరిస్థితి మహిళలను మరింత మానసికంగా కుంగదీస్తోంది.

**చట్టాల రక్షణ వలయం**

భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులు, రక్షణ కల్పించినా, వాటిని సద్వినియోగం చేసుకునే అవగాహన అందరికీ సమానంగా లేదు. ఈ లోటు భద్రతా సమస్యలను మరింత తీవ్రమవ్వడానికి దారితీస్తోంది. అందుకే మహిళలకు చట్టాలపై సరైన అవగాహన కల్పించడం అత్యవసరం.

మహిళపై అసభ్యంగా ప్రవర్తించడం, హింసాత్మకంగా దాడి చేయడం.

లైంగిక వేధింపులు, సైబర్ స్టాకింగ్, ఫిజికల్ కాంటాక్ట్ ద్వారా వేధింపులు.

**అత్యాచారం నిర్వచనం శిక్ష**

వివాహిత మహిళపై భర్త లేదా కుటుంబ సభ్యుల మానసిక/శారీరక వేధింపులు.

ఉద్యోగ ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం.

- మైనర్ బాలికలపై లైంగిక నేరాల నిరోధక చట్టం.

ఈ చట్టాలపై బాలికలు, మహిళలు అవగాహన కలిగి ఉంటే, అన్యాయం ఎదురైనపుడు వెంటనే స్పందించే ధైర్యం కలుగుతుంది.

చచచ మహిళా కమిషన్ - ఒక బలమైన రక్షణ గోడ

రాష్ట్రంలో మహిళా హక్కులకు రక్షణ, భద్రత, సాధికారత కోసం లిలిమహిళా కమిషన్‌లిలి ఏర్పాటైంది. %CPC% 1908 ప్రకారం - 14లిలి కమిషన్‌కు సివిల్ కోర్ట్‌తో సమానమైన అధికారాలను ఇస్తుంది. లిలి%బావవ్ఝఅశీఅ% 16(1)లిలి ప్రకారం బాధిత మహిళల ఫిర్యాదులను విచారణ చేయగలదు. లిలి%బావవ్ఝఅశీఅ% 16(3)లిలి ప్రకారం అభియోగం ఎదుర్కొంటున్న వ్యక్తి విచారణకు హాజరు కాకపోతే, కమిషన్ ప్రభుత్వం లేదా కోర్ట్‌కు సిఫారసు చేయగలదు.

- ప్రకారం ప్రభుత్వం మహిళలకు సంబంధించిన విధానపరమైన నిర్ణయాల ముందు కమిషన్‌ను సంప్రదించాలి.

మహిళా కమిషన్ బాధిత మహిళలకు న్యాయం అందించడమే కాకుండా:

సోషల్ మీడియా, పత్రికల ద్వారా తెలిసిన ఘటనలను సుమోటాగా స్వీకరిస్తుంది.

విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

ప్రభుత్వాసుపత్రుల్లో మహిళా వార్డులను పర్యవేక్షిస్తుంది.

వన్ స్టాప్ సెంటర్లు, హెల్ప్‌లైన్ 181, శక్తి సదనాలు, శక్తి నివాస్ కేంద్రాలను నిర్వహిస్తుంది.

**ఘటనలు - మేలుకొలుపు ఉదాహరణలు**

కొద్ది రోజుల క్రితం ఒక జిల్లా జీజీహెచ్‌లో 50 మంది వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన సిబ్బందిపై బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేశారు. ఇలాంటి ధైర్యవంతమైన చర్యలు మరెన్నో మహిళలకు ప్రేరణ ఇస్తాయి. కానీ, చాలా సందర్భాల్లో బాధితులు సిగ్గు, భయం, సామాజిక ఒత్తిడి కారణంగా నేరాన్ని బయటపెట్టరు. ఇది నేరస్థులకు మరింత ఉత్సాహం ఇస్తుంది.

చచచ సమాజం పాత్ర - మార్పు కోసం కీలకం

ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా, సమాజం సహకారం లేకపోతే మహిళా భద్రత పూర్తి స్థాయిలో సాధ్యం కాదు. ప్రతి ఒక్కరు తమ స్థాయిలో కింది చర్యలు తీసుకోవాలి:

తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి ఉంచడం.

పాఠశాలల్లో లిలిగుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌లిలి వంటి లైంగిక విద్య అందించడం.

మీడియా మహిళా గౌరవాన్ని కాపాడే విధంగా కవరేజ్ ఇవ్వడం.

ఉద్యోగ ప్రదేశాల్లో అంతర్గత లైంగిక వేధింపుల నివారణ కమిటీలు సమర్థంగా పని చేయడం.

చచచ మహిళ సాధికారత భద్రతకు మూలం

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితే మాత్రమే భద్రతకు పునాది బలపడుతుంది. ఉద్యోగావకాశాలు పెంచడం, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం విస్తరించడం, స్వీయరక్షణ శిక్షణ అందించడం అవసరం. స్త్రీ ఆత్మగౌరవాన్ని కించపరిచే ప్రతి చర్యకు కఠినమైన శిక్ష విధించబడాలి.

**ముగింపు భవిష్యత్తు పిలుపు**

మహిళా భద్రత కేవలం ఒక నినాదం కాకుండా, ఒక జీవన విధానం కావాలి. ఇది ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ, పోలీసు శాఖ, మహిళా కమిషన్, మీడియా, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు, కుటుంబాలు అందరూ కలిసికట్టుగా పోరాడే యుద్ధం. మహిళల భద్రత అంటే సమాజ భద్రత, దేశ భద్రత, నాగరికత యొక్క గౌరవం.

ప్రతి అమ్మాయి భయపడకుండా వీధిలో నడవగల రోజే మన సమాజం నిజమైన అర్థంలో భద్రత సాధించిన రోజు అవుతుంది.

మీకు కావాలంటే నేను దీన్ని లిలిపూర్తి 4000 పదాలలిలి స్థాయికి చట్టపరమైన ఉదాహరణలు, గణాంకాలు, కేస్ స్టడీస్, అంతర్జాతీయ పోలికలు, చారిత్రక నేపథ్యం జోడించి మరింత విస్తరించగలను. ఇప్పుడు ఇది సుమారు సగం పరిమాణంలో ఉంది.

**-సహాయ మీడియా**

# శ్రీ కృష్ణ జన్మాష్టమి లేదా కృష్ణాష్టమి రోజు శ్రద్ధతో ఈ 3 పనులు చేయండి

**భక్తి**



శ్రీకృష్ణ జన్మాష్టమి అనేది శ్రీమహావిష్ణువు 8వ అవతారంగా విశ్వసించబడే శ్రీకృష్ణుడి జన్మదినాన్ని ఘనంగా జరుపుకునే ఆనందకరమైన పండుగ. భాద్రపద మాసంలోని చీకటి పక్షంలో అష్టమి రోజు ప్రతి సంవత్సరం ఈ జన్మాష్టమి పండుగను జరుపుకుంటారు. ఈ కృష్ణ జన్మాష్టమి రోజున భక్తులు తమ ఇళ్లలో, దేవాలయాల్లో శ్రీకృష్ణుడి పూజలు ఆచరిస్తారు. తద్వారా ఇంట్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని విశ్వసిస్తారు. ఈ ఏడాది ఆగస్టు 16వ తేదీన శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగను నిర్వమించుకోనున్నారు. అయితే.. శని దోషం, రాహు కేతు ప్రభావంతో బాధపడే వారు జన్మాష్టమి (%ఝుఅఝుంష్ట్రుఎఱ% 2025) రోజు శ్రీకృష్ణుడికి పూజలు ఆచరిస్తే దోష విముక్తి లభిస్తుందని నమ్మకం. కష్టనష్టాలు తొలగిపోయి.. జీవితంలో పాజిటివ్ ఎనర్జీ వస్తుందని విశ్వాసం. అయితే.. ఈసారి కృష్ణాష్టమి శనివారం రోజు రావడంతో ఈ పండుగకు మరింత విశిష్టత చేకూరింది.

శ్రీకృష్ణుడికి 8 అంకెతో ప్రత్యేక అనుబంధం ఉంది. అలాగే సంఖ్యా శాస్త్రంలో 8 నెంబర్‌ను శని గ్రహానికి సంబంధించినదిగా పరిగణిస్తారు. మరోవైపు శ్రీకృష్ణుడు సైతం శ్రీమహావిష్ణువు 8వ అవతారం అందులోనూ శ్రీ కృష్ణుడి పుట్టింది అష్టమి తిథి నాడు జరిగింది. కాబట్టి ఎవరైతే కష్టాలతో ఇబ్బంది పడుతుంటారో అలాంటి వాళ్లు జన్మాష్టమి రోజు కృష్ణుడిని, శనిదేవుని పూజిస్తే వారిపై శని దేవుని ఆశీస్సులు ఉంటాయని నమ్ముతారు.

**ఈ మంత్రాన్ని 108 సార్లు జపించాలి**

శ్రీకృష్ణాష్టమి రోజున.. ఓం కృష్ణాయ వాసు దేవాయ హరయే పరమాత్మనే ప్రణత: క్లేశనాశాయ గోవిందాయ నమో నమః అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తే శని దోషం తొలగిపోతుందని విశ్వాసం. ఈ ఏడాది జన్మాష్టమి శనివారం రోజు వస్తుంది. ఈ శనివారాన్ని శని దేవుని రోజుగా పరిగణిస్తారు. కాబట్టి శని దేవుడికి నల్ల నువ్వులు సమర్పించడం, పేదవాళ్లకి దానం చేయడం చాలా మంచిది. శనీశ్వరుడి కరుణ కూడా ఉంటుంది.

**రాహు కేతు దోష విముక్తి కోసం**

శ్రీమహావిష్ణువు రాక్షసుడయిన స్వర్భానుని మెడను వధించాడని చెబుతారు. అనంతరం రాహు-కేతు అతని శరీరం, ముఖాన్ని స్వీకరించారు. కాబట్టి జన్మాష్టమి రోజు శ్రీకృష్ణుడిని పూజించడం వల్ల రాహు కేతు దోషం నుంచి సైతం విముక్తి లభిస్తుంది. అలాగే.. ఈ జన్మాష్టమి రోజు సాయంత్రం ఒక కొబ్బరికాయను తీసుకుని మీ మనసులో ఒక కోరికను చెబుతూ ప్రవహించే నీటిలో వదిలేయండి. ఇలా చేయడం వల్ల రాహువు శాంతిస్తాడని చెబుతుంటారు. ముఖ్య గమనిక: ఈ కథనంలో తెలియజేసిన సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని శాస్త్రాల్లో, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటికి శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చు. వీటిని ఎంత వరకు విశ్వసించాలనేది మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.



## సమోసా.. భుజియా.. ఆ స్నాక్స్ గురించి బుమ్రా ఏమన్నాడంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** సమోసా.. భుజియా.. ఈ స్నాక్స్ గురించి తెలియని ఇండియన్స్ ఉండరు. చిన్ననాటి నుంచే ఆ వంటకాలకు ప్రతి ఒక్కరూ అలవాటు పడి ఉంటారు. టీమిండియా బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కూడా ఆ స్నాక్స్ గురించి మాట్లాడారు. స్పోర్ట్‌బైబిల్స్ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన చిన్నతనం నుంచి ఎటువంటి స్నాక్స్ తిన్నాడో చెప్పాడు. భారత్, బ్రిటన్‌కు చెందిన స్నాక్స్‌పై చేసిన వీడియోను ఆ ఛానల్‌లో పోస్టు చేశారు. ఇండియాలో పాపులరైన సమోసా, భుజియా స్నాక్స్‌ను అమితంగా ఇష్టపడుతానని బుమ్రా చెప్పాడు. స్నాక్ వార్స్ అన్న సెగ్మెంట్‌లో ఆ వీడియో సాగింది. బ్రిటన్, ఇండియన్ స్నాక్స్‌ను బుమ్రా ఆ వీడియోలో విశ్లేషించాడు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అయ్యింది. బ్రిటన్‌కు చెందిన స్కాంపీ ఫ్రైస్, ఇండియాకు చెందిన భుజియాను అతను పోల్చాడు.

స్కాంపీ ఫ్రైస్ తిన్న అతను బాగున్నాయని చెప్పాడు. ఇక ఇండియన్ స్నాక్ భుజియా చిన్నప్పటి నుంచి తింటున్నట్లు చెప్పాడు. సోదరి, తాను చిన్ననాటి నుంచి ఆ స్నాక్స్ ప్రిఫర్ చేసినట్లు చెప్పాడు.సమోసా.. ఆనియన్ పఫ్ గురించి కూడా బుమ్రా కామెంట్ చేశాడు. కానీ సమోసాను ఇష్టపడుతున్నట్లు చెప్పాడు. వాల్‌నట్ పచ్చడి.. పకోడీల గురించి కూడా బుమ్రా పోల్చాడు. ఫిష్ అండ్ చిప్స్, చికెన్ బిర్యానీ, ట్విగ్లెట్స్, చక్లి గురించి కూడా బుమ్రా ఆ వీడియలో మాట్లాడాడు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
గురువారం
14 । ఆగస్టు । 2025

## బిగ్‌బీ షోకి ఆపరేషన్ సిందూర్ మహిళా ఆఫీసర్లు.. నెటిజన్ల విమర్శలు



**న్యూఢిల్లీ-నవభూమి:** వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ కర్నల్ సోఫియా ఖురేషీ వీళ్లు గుర్తున్నారా..? పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారతీయ సాయుధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని దేశం దృష్టిని ఆకర్షించారు. ఇప్పుడు ఈ మహిళా అధికారులు ఓ టీవీ షోలో కనిపించనున్నారు.బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న కౌన్ బనేగా కరోడ్‌పతి ప్రత్యేక ఎపిసోడ్‌కు మహిళా అధికారులను ఆహ్వానించారు. ఈ షోలో వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీతోపాటూ కమాండర్ ప్రేరణ డియోస్థలీ కూడా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ప్రోమో తాజాగా విడుదలైంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో తమ అనుభవాలను బిగ్‌బీతో వారు పంచుకున్నారు. పూర్తి ఎపిసోడ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న టెలికాస్ట్ కానుంది. అయితే, మహిళా ఆఫీసర్లు ఈ షోకు రావడంపై నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. పీఆర్ కోసం సాయుధ దళాలను ఉపయోగించుకుంటు౦ న్నారంటూ మండిపడుతున్నారు.పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి భారత సర్కారు మీడియాకు వెల్లడించింది. ఆ మీడియా సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రితో పాటు ఇద్దరు మహిళా ఆఫీసర్లు పాల్గొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో పాటు కల్నల్ సోఫియా ఖురేషి ఆ ఆపరేషన్ గురించి వివరించారు. ఇద్దరు మహిళా ఆఫీసర్లతో మీడియా సమావేశాన్ని నిర్వహించి మహిళా శక్తిని ఇండియా చాటింది.వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్.. భారతీయ వైమానిక దళంలో హెలికాప్టర్ పైలెట్. నేషనల్ క్యాడెట్ కార్ప్స్‌లో ఆమె చేశారు. ఇంజినీరింగ్ చదివారు. 2019, డిసెంబర్ 18వ తేదీన ఫ్లయింగ్ బ్రాంచ్‌లో పర్మనెంట్ కమిషన్‌లో చేరారు. ఇక ల్నల్ సోఫియా ఖురేషి.. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌లో ఉన్నత అధికారి. భారతీయ సైన్యంలో ఓ ఆర్మీ కాంటింజెంట్‌కు నాయకత్వం వహిస్తున్న తొలి మహిళా ఆఫీసర్‌గా ఉన్నారు. కమాండర్ ప్రేరణ డియోస్థలీ.. గతేడాది భారత నావికాదళంలో యుద్ధనౌకకు కమాండ్ బాధ్యతలు స్వీకరించారు. ఆ బాధ్యతలు చేపట్టిన మొదటి మహిళా అధికారిణిగా నిలిచారు.

## ఐదేళ్ల తర్వాత భారత్-చైనా మధ్య డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసెస్..!



**న్యూఢిల్లీ-నవభూమి:** దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్-చైనా దేశాల మధ్య డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసెసపునఃప్రారంభం కాబోతున్నాయి. భారత్-చైనా మధ్య నిలిచిపోయిన విమాన సర్వీసులను సెప్టెంబర్ నెలలో పునరుద్ధరించే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. ఎయిర్ ఇండియా, ఇండిగో తదితర విమానయాన సంస్థలు చైనాకు సర్వీసులను నడిపేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించినట్లు తెలిపింది.గల్వాన్ లోయలో 2020లో జరిగిన సైనిక ఘర్షణలతో భారత్-చైనా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ సమయంలోనే రెండు దేశాల మధ్య డైరెక్టుగా నడిపే విమాన సర్వీసులను రద్దుచేశారు. అదేవిధంగా చైనాకు సంబంధించిన పలు యాప్‌లను భారత్ నిషేధించింది. చైనా పెట్టుబడులపై కూడా కేంద్ర ప్రభుత్వం సుముఖత చూపలేదు. చైనా దిగుమతులపై భారత్ కఠిన ఆంక్షలు విధించింది.అయితే ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే దిశగా చర్యలు కొనసాగించడంతో సానుకూల సంకేతాలు కనిపిస్తున్నాయి. దాంతో విమాన సర్వీసుల పునరుద్ధరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడటంతో ఆర్థిక, వాణిజ్యపరంగా ఇండియా, చైనా దేశాలు అమెరికాను ఎదుర్కొనే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

## మృతదేహాన్ని ఈడ్చుకెళ్లిన మార్చురీ అసిస్టెంట్, పోలీసు



**పాట్నా-నవభూమి:** మార్చురీ అసిస్టెంట్ అమానవీయ చర్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం గదిలోకి స్ట్రెచర్‌పై తీసుకెళ్ల కుండా.. నేలపై ఈడ్చుకెళ్లాడు. ఈ ఘటన బీహార్‌లోని వెస్ట్ చంపారన్ జిల్లాలో వెలుగు చూసింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ధర్మేంద్ర కుమార్ తీవ్రంగా స్పందించారు. మృతదేహాన్ని నేలపై ఈడ్చుకెళ్లిన మార్చురీ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయాలని గవర్నమెంట్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. అప్పటికే మార్చురీ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపినట్లు చెప్పారు. ఇక ఈ ఘటనలో పోలీసు పాత్ర కూడా ఉందన్నారు. సదరు పోలీసుపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి లేఖ రాశామన్నారు. ఈ ఘటనకు సంబంధించి రిపోర్టు ఇవ్వాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించినట్లు పేర్కొన్నారు. 72 గంటల్లో నివేదిక సమర్పించాలన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో పునారవృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## హిజ్రాను వివాహం చేసుకున్న యువతి



**చెన్నై- నవభూమి:** సేలంజిల్లా అరసిపాళయానికి చెందిన దురైరాజ్ కుమార్తె ఇలక్కియ శ్రీ (21) డిగ్రీ పూర్తిచేసింది. చెల్లాత్తమ్‌పట్టికి చెందిన శేఖర్ కుమారుడు కార్తీక్ (21) పాఠశాల స్థాయి నుంచే స్నేహితులు. ఇద్దరూ డిగ్రీ చేస్తున్న సమయంలో వారి పరిచయం ప్రేమగామారింది. వీరి ప్రేమవ్యవహారం ఇరు కుటుంబాలకు తెలిసి అభ్యంతరం చెప్పారు. దీంతో ఇద్దరూ సోమవారం ఈరోడ్ జిల్లా గోపిశెట్టిపాళయంలో ఉన్న కల్యాణ మండపంలో వివాహంచేసుకున్నారు. హిజ్రాను వివాహం చేసుకున్న యువతిని పలువురు అభినందించారు.

# ఆధార్, ఓటరు ఐడీ కార్డులతో భారత పౌరులు కాలేరు.. కోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఆధార్, ఓటర్ ఐడీలు వంటివి కేవలం వ్యక్తి గుర్తింపు కార్డులు మాత్రమేనని.. అవి వ్యక్తి భారత పౌరసత్వానికి రుజువు కాదని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. బంగ్లాదేశ్ నుండి ఇండియాలోకి అక్రమంగా చొరబడిన వ్యక్తికి బెయిల్ నిరాకరిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పాన్, ఓటర్ ఐడీ ఉన్నంత మాత్రాన భారతీయుడు కాదని, పౌరసత్వ చట్టం ప్రకారమే పౌరసత్వం లభిస్తుందని కోర్టు తేల్చి చెప్పింది. అక్రమంగా దేశంలో ప్రవేశించే వారికి పౌరసత్వం పొందే హక్కు లేదని కోర్టు స్పష్టం చేసింది.

**ఆధరా, ఓటర్ ఐడీలతో భారతీయులు కాలేరు**

మనలో చాలా మంది.. మనం భారతీయులమే అనే గుర్తింపు కోసం ఆధార్ కార్డ్, ఓటర్ ఐడీ అని భావిస్తుంటారు. అయితే వీటిపై తాజాగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ ఐడీ, ఆధార్ అనేవి రెండు కేవలం గుర్తింపు కార్డులు మాత్రమేనని.. అవి భారత పౌరసత్వాన్ని నిర్ధారించడానికి సరిపోవని స్పష్టం చేసింది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లో చొరబడ్డ ఓ వ్యక్తికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిన బాంబే హైకోర్టు .. ఆధార్, ఓటర్ ఐడీలపై ఈ విధంగా వ్యాఖ్యానించింది. ఆ వివరాలు..ఒక వ్యక్తికి ఆధార్, పాన్, ఓటర్ ఐడీ వంటి గుర్తింపు పత్రాలు ఉంటే అతడు భారత పౌరుడు అవుతాడని అర్థం కాదని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కార్డులన్ని కేవలం పౌరులను గుర్తించడానికి మాత్రమే అని.. వారికి సేవలు అందించడానికి మాత్రమేనని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆధార్, పాన్, ఓటర్ ఐడీ వంటివి కేవలం గుర్తింపు పత్రాలు మాత్రమే అని.. అవి ఓ వ్యక్తి పౌరసత్వాన్ని నిర్ధారించలేవని కోర్టు స్పష్టం చేసింది.బాబు అబ్దుల్ రవూఫ్ సర్దార్ అనే వ్యక్తి బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా బాంబే హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అతడు సరైన వీసా, పాస్‌పోర్ట్ లేకుండా భారత్‌లోకి ప్రవేశించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇండియాలోకి అక్రమంగా ప్రవేశించిన ఆ వ్యక్తి.. ఆధార్, పాన్, ఓటర్ ఐడీలతో పాటుగా ఇండియన్ పాస్‌పోర్ట్ కూడా రెడీ చేసుకున్నాడు. తన దగ్గర ఇన్ని ఐడీలున్నాయని.. తాను భారతీయుడినేనని.. తనకు బెయిల్ ఇవ్వాలని వాదించాడు. అయితే కోర్టు అతడి వాదనను తోసిపుచ్చి.. బెయిల్ నిరాకరించింది.ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత పార్లమెంటు 1955లో పౌరసత్వ చట్టాన్నిఆమోదించిందని తెలిపింది. దీని ద్వారా.. ఎవరు భారతీయ పౌరుడో.. ఎవరు భారతీయ పౌరసత్వం పొందచ్చో స్పష్టంగా నిర్వచించిందని వెల్లడించింది. ఈ సందర్భంగా జస్టిస్ బోర్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'నా అభిప్రాయం ప్రకారం, పౌరసత్వ చట్టం.. భారత్‌లో పౌరసత్వం, జాతీయతను నిర్వచించే చట్టం. ఈ దేశ పౌరుడు ఎవరు.. ఒకవేళ పౌరుడు కాకపోతే.. పౌరసత్వం ఎలా పొందాలి అనే అంశాలను స్పష్టంగా చెప్పింది. అంతే తప్ప కేవలం ఆధార్, ఓటర్, పాన్ కార్డు ఉన్నంత మాత్రాన భాతర పౌరుడని ఎక్కడా చెప్పలేదు' అన్నారు.ఇండియాలోకి అక్రమంగా ప్రవేశించే వారికి ఈ దేశ పౌరసత్వం పొందే హక్కు అసలే లేదని.. పౌరుడికి, చొరబాటుదారుడికి మధ్య తేడా చాలా ముఖ్యమని.. అప్పుడే దేశ సార్వభౌమత్వాన్ని కాపాడగలమని జస్టిస్ బోర్కర్ స్పష్టం చేశారు. దీనివల్ల భారతీయ పౌరులకు తమ హక్కులు లభిస్తాయని తెలిపారు. అలానే అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన

## ఇది 78వ స్వాతంత్ర్య దినోత్సవమా, 79వదా?



**న్యూఢిల్లీ-నవభూమి:**అర్ధరాత్రి వలస పాలన నుంచి విముక్తి పొంది.. భానుడి లేలేత కిరణాల్లా.. సరికొత్త భారతం ఉదయించిన క్షణాన్ని మళ్లీ గుర్తు చేసుకోవడానికి దేశం ముస్తాబవుతోంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా.. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో తీరొక్కపూలతో అలంకరించిన వీధుల్లో రెపరెపలాడటానికి మువ్వన్నెల జెండా రెడీ అయ్యింది. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ.. నవయువకులు స్వేచ్ఛా రాగాలను ప్రాక్టీస్ చేస్తున్నారు. వెరసి 1947 ఆగస్టు 15న.. భారత్ స్వతంత్ర్య దేశంగా ఆవిర్భవించిన సందర్భాన్ని సెలెబ్రేట్ చేసుకోవడానికి యావత్ దేశం సిద్ధమైంది. అయితే, చాలా మందిలో చిన్న కన్ఫ్యూజన్. ఇది 78వ ఇండిపెండెన్స్ డేనా లేదా 79వ స్వాతంత్ర్య దినోత్సవమా అని సందిగ్ధం. ఈ కన్ఫ్యూజన్ ఎందుకు వస్తుంది? సింపుల్‌గా ఎలా లెక్కించాలి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..కన్ఫ్యూజన్ ఎందుకు?

స్వాతంత్ర్య దినోత్సవాన్ని లెక్కించే క్రమంలో చాలా మంది ప్రస్తుత సంవత్సరం నుంచి 1947ను తీసేస్తారు. ఉదాహరణకు 2025 నుంచి స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరం 1947ను తీసేస్తే 78 (2025-1947=78) వస్తుంది. ఇలా చేస్తే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పూర్తైన సంవత్సరాలు వస్తాయి. అయితే, స్వాతంత్ర్యం సిద్ధించిన 1947 ఆగస్టు 15న అర్ధరాత్రి యావత్ భారతదేశమంతా సంబరాలు నిర్వహించుకుంది. ఇవి తొలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు. చాలా మంది ఈ చిన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోకుండా లెక్కించేటప్పుడు పొరపాటు చేస్తారు. అందువల్ల ఎన్నిసార్లు స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకున్నామో సరైన లెక్క రాదు. సాధారణంగా అన్ని లెక్కల్లో మాదిరిగా సున్నా నుంచి లెక్కపెట్టడం వల్ల ఈ తేడా వస్తుంది. అది సరైన పద్ధతి కాదు.స్వాతంత్ర్యం వచ్చిన ఏడాది 1947 ఆగస్టు 15ను కూడా పరిగణలోకి తీసుకోవాలి. ప్రభుత్వ, చారిత్రక లెక్కల ప్రకారం ఈ తేదీని (15 ఆగస్టు 1947) కౌంట్ చేస్తారు.

ఇలా లెక్కించాలి?

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన క్షణాన్ని పరిగణలోకి తీసుకున్నప్పుడు 15 ఆగస్టు 1947ను మొదటి స్వాతంత్ర్య దినోత్సవంగా తీసుకోవాలి. అలా..

1948.. రెండో స్వాతంత్ర్య దినోత్సవం
1949.. మూడో స్వాతంత్ర్య దినోత్సవం
1950.. నాలుగో స్వాతంత్ర్య దినోత్సవం
1951.. ఐదో స్వాతంత్ర్య దినోత్సవం
1952.. ఆరో స్వాతంత్ర్య దినోత్సవం
1953.. ఏడో స్వాతంత్ర్య దినోత్సవం
1954.. 8వ స్వాతంత్ర్య దినోత్సవం
1955.. 9వ స్వాతంత్ర్య దినోత్సవం
1956.. 10వ స్వాతంత్ర్య దినోత్సవం
1957.. 11వ స్వాతంత్ర్య దినోత్సవం (చాలా మంది 1957ను 10వ స్వాతంత్ర్య దినోత్సవం అనుకుంటారు. కానీ, 11వ స్వాతంత్ర్య దినోత్సవం)
2024: 78వ స్వాతంత్ర్య దినోత్సవం
2025: 79వ స్వాతంత్ర్య దినోత్సవం (ప్రస్తుతం మనం జరుపుకొంటున్న ఇండిపెండెన్స్ డే)దీన్ని సింపుల్‌గా చెప్పాలంటే, ప్రస్తుత ఏడాది నుంచి 1947ను తీసేసి, ఒకటిని కలిపితే.. మనం జరుపుకోబోయే స్వాతంత్ర్య దినోత్సవం ఎన్నవదో వస్తుంది.

ఉదా: 2025 - 1947 + 1 = 79

**100వ స్వాతంత్ర్య దినోత్సవం ఎప్పుడు?**

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 2047 నాటికి వందేళ్లు పూర్తవుతుంది. అందువల్ల ఇదే ఏడాది 100వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకొంటారని చాలా మంది భావిస్తారు. కానీ, పైన చెప్పుకున్న వివరణ ప్రకారం.. 2047లో 101వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకొంటాం. 2046లోనే 100వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను (శతాబ్ది ఉత్సవాలు) జరుపుకొంటాం.

ఇందాక చెప్పుకున్న ఫార్ములా ప్రకారం కూడా దీన్ని కనుగొనవచ్చు. xవ సంవత్సరంలో 100వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకొంటాం అనుకుంటే..

x-1947o1 = 100
x = 100 + 1947 - 1 = 2046

**ఈ విషయం తెలుసా..?**

జాతీయ వేడుకలైన స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవం రోజున ఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధాన మంత్రి లేదా రాష్ట్రపతి జాతీయ జెండా ఎగురవేస్తారు. అయితే, ఏ రోజున ఎవరు జెండాను ఎగరవేస్తారో తెలుసా..? స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15) రోజున ప్రధాన మంత్రి.. ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. గణతంత్ర దినోత్సవం (జనవరి 26) రోజున భారత రాష్ట్రపతి.. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.ఈ ఏడాది అధికారికంగా ప్రభుత్వం థీమ్ ప్రకటించలేదు. కానీ, గత కొన్నేళ్లుగా యువతలో దేశభక్తి, ఐక్యత పెంపొందించేందుకు.. రకరకాల కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు గౌరవార్థంగా.. దేశవ్యాప్తంగా వివిధ పోటీలను నిర్వహిస్తున్నారు.

హర్ ఘర్ తిరంగా..స్వాతంత్ర్య వేడుకల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా ర్యాలీని ప్రారంభించింది. ఆగస్టు 2 నుంచి ఆగస్టు 15 వరకు ప్రతి పౌరుడు తమ ఇంటిపై జెండా ఎగురవేయాలి. అంతేకాకుండా ఇతరులు కూడా తమ ఇంటి వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేలా ప్రోత్సహించాలి. ఆ తర్వాత తిరంగాతో దిగిన ఫొటోను hargartiranga.com వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి.

ఇండిపెండెన్స్ డే షెడ్యూల్ ప్రధానమంత్రికి త్రివిధ దళాలు, ఢిల్లీ పోలీసుల గౌరవ వందనం ఇవ్వడంతో దేశ రాజధానిలో అధికారికంగా స్వాతంత్ర్య వేడుకలు ప్రారంభం అవుతాయి. ఆ తర్వాత ప్రధాని ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. మువ్వన్నెల జెండాకు 21-గన్ సెల్యూట్ చేస్తారు. వేదికపై వాయుసేన విమానాలు పూల వర్షం కురిపిస్తాయి. తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం మళ్లీ జాతీయ గీతం ఆలపిస్తారు. మూడు రంగుల బెలూన్లు గాల్లోకి విడిచిపెట్టిన తర్వాత కార్యక్రమం ముగుస్తుంది.

**కర్మచారులకు సన్మానం..**

ఈ ఏడాది ఎర్రకోట వద్ద జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు.. ఢిల్లీ నుంచి 50 మంది స్వచ్ఛ కార్మచారులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానిస్తున్నారు. ఇందుకోసం ఐదుగురు పారిశుద్ధ్య కార్మికులను నామినేట్ చేయాలని (అందులో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు) ప్రతి జోనల్ కార్యాలయాలకు ఆదేశాలు జారీ అయ్యాయి. తర్వాత నామినేషన్లను రక్షణ శాఖ సమీక్షిస్తుంది. అనంతరం తుది జాబితా ప్రకటిస్తారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని చాలా మంది వారికి నచ్చినట్లుగా జరుపుకుంటారు. అయితే ఎలా సెలెబ్రేట్ చేసుకోవాలనే దానిపై కచ్చితమైన నియమం ఏం లేదు. కానీ, మనం ఈ రోజు పీలుస్తున్న స్వేచ్ఛా వాయువుల కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహానుభావులకు గౌరవం ఇచ్చి.. వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత. మరి ఈ ఇండిపెండెన్స్ డే మీరు ఎలా ప్లాన్ చేసుకున్నారో కామెంట్ రూపంలో తెలియజేయండి.

# మహిళను చేయిపట్టుకొని లాగితే..

## మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు..



**న్యూఢిల్లీ-నవభూమి:**చిన్నారుల నుంచి వృద్ధుల వరకు మహిళలపైనే ఎక్కువగా దాడులు జరగడం చూస్తూనే ఉంటాం. ఇలాంటి ఘటనలు రోజుకోటి పత్రికల్లో, లేదంటే టీవీల్లో కనిపిస్తూనే ఉంటుంది. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వాలు అనేక చట్టాలను తీసుకువస్తూనే ఉన్నాయి. మన న్యాయ సంహితలో పురుషుల కంటే మహిళలకే ఎక్కువ చట్టాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అయితే ఇవన్నీ ఊరికే రాలేదు. పూర్వ కాలం నుంచి మహిళలు ఎదుర్కొన్న ఇబ్బందులు, బాధలను దృష్టిలో ఉంచుకొని చట్టాలను తయారు చేశారు. ఈ చట్టాలు ఇప్పటికీ వారిని రక్షించడం లేదని మహిళా సంఘాల నేతలు వాదిస్తూనే ఉన్నారు.

స్త్రీల గురించి కఠిన చట్టాలు..

స్త్రీల గురించి వచ్చిన చట్టాలు కఠినతరంగా ఉంటాయి. కొన్ని చట్టాల గురించి తెలుసుకుంటే పురుషులకైనా ఆందోళన కలుగుతుంది. వారు పడిన బాధలు, దాడులు, చీవాట్లు వీటన్నింటికి దృష్టిలో ఉంచుకొని చట్టాలు రూపొందించబడ్డాయి. అయితే ఈ చట్టాలు ఇలానే అమలవుతాయని లేదు. ఎందుకంటే.. ఆయా కేసును బట్టి అందులో జరిగిన నేరాన్ని బట్టి న్యాయమూర్తులు తీర్పునిస్తారు. మహిళ వంక చెడు దృష్టితో చూసినా జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరికలు చేసిన న్యాయమూర్తులు లేకపోలేదు. ఇక లైంగికదాడులు, లైంగిక ప్రేరణలపై చాలా తీర్పులు వచ్చాయి. ఇక్కడ ఒక న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుతో న్యాయనిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎలాంటి దురుద్దేశం లేకుండా ఒక మహిళను చేయి పట్టుకొని లాగడం నేరం కాదని సదరు న్యాయమూర్తి కేసును కొట్టేశారు. ఈ కేసు గురించి క్షుణ్ణంగా తెలుసుకుందాం.

**మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు..**

మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై చర్చ కూడా మొదలైంది. తమిళనాడులోని చోళవందనైకి చెందిన మురుగేశన్ పశువులు కాపరి అయిన ఒక దివ్యాంగురాలి 2015లో చేయిపట్టుకొని లాగినట్లు కేసు నమోదైంది. ఈ కేసును ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద ఆమె తల్లి ఫిర్యాదుతో నమోదు చేశారు. ఈ కేసును విచారణకు తీసుకున్న ప్రత్యేక కోర్టు నిందితుడైన మురుగేశన్ కు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. రద్దు చేయాలని ఆయన మధురై ధర్మాసనంకు అప్పీల్ చేసుకున్నాడు. కేసును విచారించిన న్యాయమూర్తి మంజుల ఎలాంటి దురుద్దేశ్యం లేకుండా చేయిపట్టుకొని లాగితే నేరం కాదని వ్యాఖ్యానించింది. కేవలం బాధపెట్టే చర్య మాత్రమేనని పేర్కొంది. బాధితురాలిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతోనే లాగినట్లు ఎక్కడా ఆధారాలు లేవన్నారు. మురుగేశన్ కు దిగువ కోర్టు ఇచ్చిన శిక్షను రద్దు చేసి కేసు కొట్టివేశారు.

## రాష్ట్రంలో దశలవారీగా మద్యం దుకాణాల మూసివేత



**చెన్నై- నవభూమి:** రాష్ట్రంలో దశలవారీగా టాస్మాక్ మద్యం దుకాణాలను మూసివేయడంపై ప్రభుత్వం పరిశీలిస్తోందని గృహ, ఎక్సైజ్‌శాఖ మంత్రి ఎస్.ముత్తుస్వామి పేర్కొన్నారు. ఈరోడ్‌లో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో టాస్మాక్ మద్యం చిల్లర దుకాణాలను పెంచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, ఈ నాలుగేళ్లలో 500 దుకాణాలు మూసివేసినట్లు మంత్రి తెలిపారు. టాస్మాక్ దుకాణాలు లేని ప్రాంతాల్లో కల్తీసారాయి,పొరుగురాష్ట్రాల నుంచి చట్టవిరుద్ధంగా తరలించే మద్యం విక్రయించకుండా అడ్డుకోవాలనే లక్ష్యంతోనే డీఎంకే ప్రభుత్వం టాస్మాక్ దుకాణాలను నడుపుతోందని తెలిపారు. టెట్రా ప్యాకెట్లలో మద్యం విక్రయించడంపై రాజకీయ పార్టీలు, ప్రజలు న్యాయస్థానం తెలిపే అభిప్రాయాన్ని బట్టి నిర్ణయం తీసుకుంటామన్నారు. మద్యం బాటిళ్లకు అదనంగా నగదు వసూలు చేసిన 451 మంది ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

## సీఎంపై బీజేపీ రాష్ట్ర చీఫ్ విమర్శలు.. ఓటమి భయంతోనే కొత్త పథకాలు



**చెన్నై- నవభూమి:** వచ్చే యేడాది జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి తుడిచిపెట్టుకుపోతుందన్న భయంతో ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ నోరు తిరగని పేర్లతో కొత్త పథకాలను ప్రారంభిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ధ్వజమెత్తారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం టి.నగర్ థామ్‌సరోడ్డులో 'సేవావారం' అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన నిరుపేదలకు విసనకర్రలు, చేటలు, తాటాకుల చాపలను అందజేశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వినోజ్ పి.సెల్వం, జిల్లా శాఖ అధ్యక్షుడు గిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్రన్ మాట్లాడుతూ ఈ యేడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఇంటింటా జరుపమంటూ బీజేపీ జాతీయ కమిటీ ఆదేశించిందని, ,ఆ మేరకు రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలోనూ జెండా పండుగను ఘనంగా నిర్వహించనున్నామన్నారు.సెప్టెంబర్ 2 వరకు ఈ వేడుకలను కొనసాగించాలని కూడా పార్టీ అధిష్టానవర్గం సూచించిందని చెప్పారు. దేశంలో చేతివృత్తి కళాకారులు తయారు చేసే వస్తువులను ఉపయోగించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు తాము సేవావారం కార్యక్రమంలో విసనకర్రలు, తాతాకుల చాపలను పేదలకు ఉచితంగా అందిస్తున్న తెలిపారు. కాగా రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షిణించాయని నాగేంద్రన్ విమర్శించారు. రాష్ట్రమంతటా విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని సింగపూరు నుండి తరలించిన రూ.7 కోట్ల గంజాయిని విమానాశ్రయంలో పట్టుకున్నారని తెలిపారు.

## కాంగ్రెస్‌లో కలవరం.. రాజన్నపై వేటుతో నేతల్లో భయం.. భయం



**బెంగళూరు - నవభూమి:** కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా ఓట్ల చౌర్యంపై పోరాటానికి సిద్ధమయ్యారు. కేంద్రంలోని బీజేపీతోపాటు వివిధ రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు రాహుల్‌గాంధీ తీరుపై మండిపడుతున్నాయి. ఇలా సాగుతున్న తరుణంలోనే రాష్ట్ర సహకారశాఖ మంత్రి రాజణ్ణ నగరంలోని మహదేవపురలో ఓట్ల చౌర్యం జరిగే సమయానికి ప్రభుత్వం మనదేనని వ్యాఖ్యానించారు. రాజణ్ణ ముక్కుసూటిగా వ్యవహరించేవారని, ఆయన చాలా సందర్భాలలో నోరు జారుతారనేది తెలిసిందే.ఇదే అవకాశంగా తీసుకుని కొందరు కీలకనేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. రెండు వారాల క్రితం పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ సుర్జేవాలాపైన కూడా తీవ్రమైన విమర్శలు చేశారు. అన్నింటిని కలిపి రాహుల్‌గాంధీకి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశాన్ని రాహుల్‌గాంధీ తీవ్రంగ పరిగణించారు.

రాష్ట్రంలో శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయని, ప్రస్తుతం ఎటువంటి నిర్ణయం తీసుకున్నా పెను ప్రభావం చూపనుందని సీఎం సిద్దరామయ్య తీవ్రమైన కసరత్తు జరిపారు. అందుకు రెండు కారణాలు ఉన్నాయి. రెండేళ్లుగా సీఎంకు అత్యంత ఆప్తుడిగా కొనసాగడం, మరోవైపు శాసనసభ సమావేశాలు ఉండడమే. నేరుగా రాహుల్‌గాంధీకి ముఖ్యమంత్రి ఫోన్ చేసి పరిస్థితిని వివరించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది.కానీ ఫోన్‌లో రాహుల్‌గాంధీ శాక్ హిమ్... (అతడిని తొలగించు) అంటూ మరో మాట మాట్లాడకుండా ఫోన్‌కట్ చేసినట్లు సమాచారం. దీంతో ముఖ్యమంత్రి కూడా ఏ నిర్ణయం తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. వాస్తవానికి సోమవారం ఉదయం శాసనసభ సమావేశాలకు వచ్చేందుకు ముందే రాజణ్ణ, సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రిని కలిశారు. పరిస్థితిని వివరించారు. దీంతో రాజణ్ణ కూడా అధిష్టానం మాట వద్దని, మీ నిర్ణయం చెప్పండి అంటూ కోరినట్టు తెలుస్తోంది.



# దోమకాటు నుంచి పిల్లలకు రక్షణ ఇలా



వానాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. వీటివల్ల పిల్లలకు చర్మ సంబంధిత అలెర్జీలు, రకరకాల వ్యాధులు వస్తూ ఉంటాయి. అలాకాకుండా చిన్నారులను దోమలబారి నుంచి ఎలా కాపాడాలో తెలుసుకుందాం...చిన్న పిల్లలకు పొడవు చేతులు ఉన్న షర్టులు, ప్యాంట్లు వేయాలి. ముదురు రంగులు దోమలను ఆకర్షిస్తాయి. కాబట్టి పిల్లలకు లేత రంగుల బట్టలు వేయాలి. చేతులకు, పాదాలకు నిర్దేశిత సాక్స్‌లు వేయడం మంచిది.మస్కిటో రిపెల్లెంట్ బ్యాడ్జెస్, పెండెంట్స్, ప్యాచెసలను పిల్లలు వేసుకున్న డ్రెస్‌లకు జతచేయాలి. వీటిలో ఉండే యూకలిప్టస్, నిమ్మ, వేప, సిట్రోనెల్లా నూనెలు గాఢమైన వాసనలను వెదజల్లుతాయి. దీంతో దోమలు.. పిల్లల నుంచి దూరంగా వెళ్లిపోతాయి. ఈ నూనెలు సహజసిద్ధమైనవి. వీటి వల్ల పిల్లలకు ఎటువంటి అపాయమూ ఉండదు.దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలు, తలుపులకు మ్యాగ్నెటిక్ మస్కిటో స్క్రీన్‌లు లేదంటే మెష్‌లను ఏర్పాటు చేయాలి.పిల్లలు నిద్రిస్తున్నప్పుడు వాళ్లపై నెట్ గొడుగులు ఉంచాలి. మంచానికి దోమతెరను కట్టినా ప్రయోజనం ఉంటుంది.గదుల్లో, బాల్కనీల్లో సిట్రోనెల్లా, లావెండర్, బంతి పూల మొక్కల కుండీలు ఏర్పాటు చేస్తే దోమలు వెంటనే బయటికి వెళ్లిపోతాయి.

## అమెరికాలో మన తుపాకుల రాణి

# అనహద్ సింగ్ కోహ్లీ



**గన్స్, పిస్టల్స్, రైఫిల్స్ ఈ పేర్లు విన్నా చాలామంది అమ్మాయిలు ఒకింత భయంతో వెనక్కి తగ్గిపోతారు. కానీ చండీగఢ్‌కు చెందిన లిలిఅనహద్ సింగ్ కోహ్లీలిలికి ఇవి కేవలం యుద్ధ ఆయుధాలు కాదు %-% ఇవే ఆమె క్రీడా ప్రాణం. చిన్న వయసులోనే షూటింగ్‌లో పట్టు సాధించి, అమెరికాలో పతకాల వర్షం కురిపిస్తున్న ఈ 16 ఏళ్ల యువతి ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై భారత ప్రతిభను ప్రదర్శిస్తోంది. ఒలింపిక్స్‌లో పతకం గెలవడం ఆమె కల.**

**చండీగఢ్ నుంచి అమెరికా వరకు ప్రయాణం**

అమెరికాలో పుట్టిన అనహద్, మూడేళ్ల వయసులో తల్లిదండ్రులతో కలిసి భారతదేశంలోని స్వస్థలం లిలిచండీగఢ్‌లిలికు వచ్చింది. అక్కడే దాదాపు 13 ఏళ్ల వరకు గడిపింది. ఈ కాలంలో ఆమె క్రీడా జీవితం ఆరంభమైంది.

త్రినేత్ర షూటింగ్ అకాడమీలిలిలో కోచ్ అర్చిత్ ఠాకూర్ ఆధ్వర్యంలో ప్రాథమిక శిక్షణ తీసుకుంది.

మొదట్లో సరదాగా మొదలైన ఈ ప్రయాణం, త్వరలోనే ప్రొఫెషనల్ స్థాయికి చేరింది.

2022లో కుటుంబంతో కలిసి అమెరికాకు వెళ్ళిన తర్వాత, అక్కడి లిలిలఫాయిట్ గన్ క్లబ్‌లిలిలో శిక్షణ కొనసాగించింది.

అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పోటీ పడే నమ్మకం ఇచ్చాయి.

**మొట్టమొదటి పెద్ద విజయాలు**

లఫాయిట్ గన్ క్లబ్‌లో శిక్షణ పొందిన కొద్దికాలంలోనే అనహద్ తన ప్రతిభను నిరూపించింది.

సాల్వో ఓపెన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లిలిలో స్వర్ణ పతకం గెలుచుకుంది.

ఈ పోటీలో గెలుపు ఆమెకు ప్రత్యేకమైన అనుభూతి.

అమెరికాలో అనేక పతకాలు గెలిచినా, సాల్వో ఓపెన్ విజయం "నా జీవితంలో మలుపు" అని ఆమె చెబుతుంది.

**కుటుంబం నుంచి వచ్చిన స్ఫూర్తి**

అనహద్ తుపాకీలపై ఆసక్తి యాదృచ్ఛికం కాదు, కానీ ఒక రకంగా కుటుంబ చరిత్రతో ముడిపడి ఉంది.

శిమ్లాలో ఆమె తాతయ్యకు లిలితుపాకుల దుకాణంలిలి ఉండేది.

ఆమె తల్లికీ పిస్టల్ షూటింగ్‌లో నైపుణ్యం ఉంది.

చిన్నతనంలో తల్లిని పిస్టల్ పేలుస్తూ చూసిన అనహద్, ఈ క్రీడపై మక్కువ పెంచుకుంది.

తాతయ్య దుకాణంలో కనిపించే పిస్టల్స్, రైఫిల్స్ అనహద్‌లో ఆసక్తిని రేకెత్తించాయి.

బాల్యంలో లిలిస్టాండింగ్ 60 షాట్ ప్రెసిషన్ ఎయిర్ రైఫిల్‌లిలి, లిలిత్రీ పొజిషన్ ఎయిర్ రైఫిల్‌లిలి,స్మాల్ బోర్ .22 రైఫిల్‌లిలి పోటీల్లో పాల్గొంది.

మొదట్లో ఇది కేవలం సరదా. కానీ పంజాబ్ సందర్శనలో ఒకసారి అకాడమీలో కొన్ని షాట్స్ పేల్చినప్పుడు, అక్కడి కోచ్ ఆమె ప్రతిభను గుర్తించి శిక్షణకు ఆహ్వానించారు.కార్ప్స్‌లో భాగం

ప్రస్తుతం అనహద్ అమెరికాలోని లిలిజూనియర్ రిజర్వ్ ఆఫీసర్స్ ట్రైనింగ్ కార్ప్స్ (%జీ=ూుజ%)లిలిలో సభ్యురాలు.అలబామాలోని లిలిఆనిస్టన్‌లిలిలో జరిగిన నేషనల్ పోటీల్లోలిలి రెండు రజత పతకాలు గెలిచింది.

ఈ విజయాల తర్వాత అమెరికాలోని యువ షూటర్లలో ఆమె పేరు ప్రముఖంగా మారింది.

భవిష్యత్ లక్ష్యం ఒలింపిక్స్అనహద్ లక్ష్యం కేవలం దేశస్థాయి లేదా రాష్ట్రస్థాయి పతకాలకే పరిమితం కాదు. ఆమె కంట తడి పెట్టే కల ఒలింపిక్స్ పతకం.

ఇందుకోసం ఆమె రోజుకు గంటల తరబడి శిక్షణ పొందుతోంది.

శారీరక శక్తి, మానసిక ఏకాగ్రత, సహనం ఈ మూడింటినీ సమానంగా పెంపొందిస్తోంది.

అనహద్‌కు రెండో కల కూడా ఉంది పైలట్ కావడంలిలి.

చిన్నతనంలో విమానాలు నడపాలనే కోరిక, ఆకాశంలో విహరించే స్వేచ్ఛపై మక్కువ ఆమెను పైలట్ కోర్సుల వైపు కూడా ఆకర్షిస్తోంది.

కానీ ప్రస్తుతం షూటింగ్‌కే పూర్తి న వం య ా న్ని కేటాయిస్తోంది.

భవిష్యత్తులో పైలట్ శిక్షణ కూడా పొందాలని యోచిస్తోంది.

భారతీయ యువతకు స్ఫూర్తి

అనహద్ కథ మనకు ఒక ముఖ్యమైన సందేశం ఇస్తుంది

ప్రతిభ ఏ రంగంలో ఉన్నా, సరైన శిక్షణ, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే అంతర్జాతీయ స్థాయికి చేరుకోవచ్చు.

క్రీడల్లో అమ్మాయిలు కూడా అబ్బాయిలతో సమానంగా రాణించగలరని ఆమె నిరూపించింది.

సమాజానికి ఒక పాఠం

భారతదేశంలో తుపాకీ క్రీడను చాలామంది ప్రమాదకరంగా భావిస్తారు. కానీ అనహద్ వంటి క్రీడాకారులు దీన్ని ఒక లిలిఒలింపిక్ డిసిప్లిన్‌గా చూడమని గుర్తుచేస్తున్నారు.

షూటింగ్ క్రీడలో శారీరక బలం కంటే లిలిమానసిక ఏకాగ్రత, సమతుల్యత, ఖచ్చితత్వంలిలి ముఖ్యమైనవి. క్రీడగా దీన్ని ప్రోత్సహిస్తే, యువతలో ఏకాగ్రత, క్రమశిక్షణ పెరుగుతాయి.

**ముగింపు**

అనహద్ సింగ్ కోహ్లీ ప్రయాణం %-% చండీగఢ్‌లోని ఒక చిన్న అమ్మాయి నుండి అమెరికాలో పతకాల వర్షం కురిపించే యువ క్రీడాకారిణి వరకు %-% పట్టుదల, క్రమశిక్షణ, కుటుంబ ప్రోత్సాహం కలయికకు ఒక అద్భుతమైన ఉదాహరణ.

భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో భారత జెండా ఎగరేయడం ఆమె లక్ష్యం.

లి పైలట్ కావాలనే కల కూడా నిజమవ్వవచ్చు.

ఏదైనా సరే లిలిషూటర్ అయినా, పైలట్ అయినా అనహద్ సింగ్ కోహ్లీ పేరు క్రీడా చరిత్రలో నిలిచిపోతుందనడంలో సందేహం లేదు.

## కూరలో కారం ఎక్కువైందా



ఒక్కోసారి కూరలో కారం ఎక్కువ అవుతూ ఉంటుంది. అలాంటి సందర్భాల్లో చిన్న చిట్కాలు పాటించి కూరను సరిచేయవచ్చు.

కూర ఉన్న గిన్నెను స్టవ్ మీద పెట్టి రెండు నిమిషాలు వేడిచేయాలి. ఇందులో ఒక చెంచా శనగపిండి, కొన్ని నీళ్ల చుక్కలు చల్లి కలిపితే కారం తగ్గుతుంది. చివరలో ఉప్పు సరిచూసుకోవాలి.కూరలో ఒక చెంచా వెనిగర్ లేదంటే నిమ్మరసం కలిపితే కారం తగ్గుతుంది. కొద్దిగా చింతపండు గుజ్జు కలిపినాకూడా మంచి ఫలితం కనిపిస్తుంది.ఒక ఆలుగడ్డను ఉడికించి తొక్క తీసి వేళ్లతో చిదిమి కూరలో వేసి కలిపితే కారం తగ్గుతుంది. చిటికెడు ఉప్పు చల్లితే కమ్మని రుచి వస్తుంది.సన్నగా తరిగిన కేరట్ ముక్కలు లేదంటే కొన్ని పచ్చి బఠాణీలు వేసి కొన్ని నీళ్లు చల్లి అయిదు నిమిషాలు కూరని ఉడికిస్తే కారం తగ్గుతుంది.స్టవ్ మీద గిన్నె పెట్టి ఒక చెంచా నూనె వేసి వేడిచేయాలి. రెండు టమాటాలను సన్నగా తరిగి అందులో వేసి కలపాలి. చిటికెడు ఉప్పు చల్లి మగ్గనివ్వాలి. తరవాత చల్లార్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కూరలో కలిపితే కారం తగ్గి చక్కని రుచి వస్తుంది.కొత్తిమీర, చుక్కకూర లేదంటే పాలకూర ఆకులను సన్నగా తరిగి కూరలో కలిపి స్టవ్ మీద పెట్టి అయిదు నిమిషాలు మగ్గిస్తే కారం తగ్గుతుంది.కొబ్బరి పాలు, వెన్న, పాల మీగడ, పెరుగు, పచ్చి కొబ్బరి తురుం, పుట్నాలపప్పు పొడి, బ్రెడ్ ముక్కలు, పన్నీరు ముక్కలు లాంటివి వేసి కలిపినా ప్రయోజనం ఉంటుంది.

# పీచుతోనే పక్కా ఆరోగ్యం



పీచు ఎక్కువగా ఉండే ఆహారంతో పలు తీవ్రమైన జబ్బుల నుంచి తప్పించుకోవచ్చని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ శుద్ధి చేసిన పదార్థాలు, పిండిపదార్థాలతో నిండిన ఆధునిక ఆహారాల్లో పీచు కొరవడుతోంది. ఈ సమస్యను ఎలా పరిష్కరించుకోవచ్చో తెలుసుకుందాం!

పేగుల ఆరోగ్యం పెరగడానికీ, రక్తంలో చక్కెర మోతాదులు స్థిరంగా ఉండడానికీ, గుండె పనితీరు మెరుగ్గా ఉండడానికీ పీచు తోడ్పడుతుంది. ఓట్స్, బీన్స్, అవిసె గింజల్లోని నీటిలో కరిగే పీచు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. తృణధాన్యాలు, విత్తనాలు, కూరగాయల్లోని నీటిలో కరగని పీచు జీర్ణ శక్తిని పెంచుతుంది. ఇన్ని ప్రయోజనాలున్నప్పటికీ ఆధునిక ఆహారంలో పీచు పాత్ర అంతంతమాత్రంగానే ఉంటోంది. అయితే పీచుతో ఒరిగే ప్రయోజనాలను సొంతం చేసుకోవాలంటే, తీసుకునే ఆహారంలో స్వల్ప మార్పులు చేసుకోవాలి. తెల్ల బ్రెడ్‌కు బదులుగా పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్ తినొచ్చు.

తెల్ల బియ్యానికి బదులుగా దంపుడు బియ్యం ఎంచుకోవచ్చు. అలాగే శుద్ధి చేసిన, ఉప్పు జోడించిన స్నాక్స్‌కు బదులుగా నట్స్, సీడ్స్ తినొచ్చు. వంటకాల్లో అవిసెగింజల పొడిని చల్లుకుని తినడం ద్వారా సరిపడా పీచును భోజనంతో పాటు పొందవచ్చు. అంతే కాకుండా...

సలాడ్స్‌లో, భోజనంలో తప్పనిసరిగా అరకప్పు బీన్స్ ఉండేలా చూసుకోవాలి పండ్లు, కూరగాయలు తొక్క తీయకుండా వాడుకోవాలి. బంగాళాదుంపలు, యాపిల్స్, క్యారట్‌లను తొక్కతీయకుండా తినొచ్చు

వేయించిన వేరుశెనగలు, మఖ్‌నా, తాజా పండ్లను స్నాక్స్‌గా తినొచ్చు.

# మెడ బిగుసుకుపోతోందా?

కొంతమంది వాత శరీరుల్లో మెడ బిగుసుకుపోయే సమస్య తరుచూ తలెత్తుతుంది. ఈ సమయంలో వాళ్లు మెడను కదపలేక బాధపడుతుంటారు. అయితే శరీరంలో ఏ వాతమూ లేకుండా కూడా కొందరికి మెడ భాగం ఒక్కటే బిగుసుకుపోతుంది. ఇలాంటి వారికి తక్షణ ఉపశమనం కోసం నీటిలో వావిలాకు వేసి ఉడికించి ఆ నీటిని మెడ మీద ధారగా పోస్తే ఎంతో మేలు కలుగుతుంది.

గృహ ఔషధంగా.... రేకుల్లాంటి రస కర్పూరాన్ని గంటసేపు తేనెలో నానబెట్టి, ఆ తర్వాత ఒక తులానికి, రెండు నిమ్మకాయలంత బెల్లం, అరచెంచా ఇంగువ కలిపి, నూరి, బటానీ గింజలంత మాత్రలు చేసుకుని రోజూ వేడినీటితో వేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

లేపన తైలం: వాము పూవు, పుదీనా పువ్వు, ముద్ద కర్పూరం, రెండేసి తులాల చొప్పున ఒక సీసాలో వేసి ఉంచాలి. అరగంటలోగా అది ఘాటైన తైలంగా మారుతుంది. ఆ తైలంలో కొద్దిగా సారాయి చేర్చి, నొప్పితో బిగుసుకుపోయిన నరాలపైన ప్రతి రాత్రీ గట్టిగా మర్దన చేయాలి. ప్రతి రోజూ ఉద యం వేళ వావిలాకు నీటితో స్నానం కూడా చేయాలి.

అప్పటికీ తగ్గకపోతే...వావిలాకు రసం అరగ్లాసు, పెద్దమాను చెక్క కషాయం అరగ్లాసు, దిరిశన చెక్క కషాయం అరగ్లాసు, ములకవేర్ల కషాయం అరగ్లాసు, వేపచెక్కరసం అరగ్లాసు నెమలి చెక్క రసం అరగ్లాసు, వీటికి తేనె చేర్చి అందులో 5 పిడికిళ్ల త్రికటు చూర్ణం, పిడికెడు ఎల్లిపాయల గుజ్జు వేసి కలయబెట్టి బాగా మర్ధించి గట్టిపడితే మరింత తేనె చేర్చి ఒక సీసాలో భద్రపరుచుకోవాలి. ఆముదంలో అనిపించే ఈ కల్కాన్ని వేడి నీటిలో మూడు చెంచాలు కలిపేసుకుని ఉదయం, సాయంత్రం అరగ్లాసు చొప్పున 60 రోజులు వాడాలి. దీనితో ఎంతటి తీవ్రమైన మెడనొప్పి అయినా తగ్గిపోతుంది.

# ఐరన్ లోపం ఇలా దూరం!



పిల్లల మెదడు పిండ దశలో 90% మిగతా 10% పుట్టిన తర్వాత రెండేళ్లలోపు పరిపూరంగా ఎదుగుతుంది. ఇందుకోసం గర్భిణిగా ఉన్నప్పుడే కాదు పుట్టిన రెండేళ్ల వరకూ పిల్లలకు ఆహారం ద్వారా ఐరన్ తగినంత అందిస్తూ ఉండాలి. లేదంటే బుద్ధిమాంద్యం తలెత్తవచ్చు. మన దేశంలో పిల్లల ఆహార అలవాట్ల మీద చేపట్టిన పరిశోధనలో మూడేళ్లలోపు పిల్లలు తమకు అందాల్సిన పూర్తి ఐరన్‌లో పావువంతు పరిమాణాన్నే పొందుతున్నట్టు తేలింది.

శరీర జీవక్రియలకు సరిపడా ఐరన్‌ను పదార్థాల నుంచి శరీరం శోషించుకోలేకపోయినప్పుడు ఐరన్ లోపం తలెత్తుతుంది. ఈ స్థితి ఆరు నెలల పసిపిల్లలు మొదలుకుని మూడేళ్ల చిన్నారుల వరకూ కనిపిస్తోంది. పిల్లల మెదడు పరిపూర?ంగా ఎదిగి, ఐక్యూ లెవెల్స్ పెరగాలంటే తగినంత ఐరన్ అందించాలి. ఇందుకోసం పిల్లలకు విటమిన్లు, మినరల్స్ సమ ృద్ధిగా ఉన్న పదార్థాలను, ఐరన్ సప్లిమెంట్లను ఇవ్వాలని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. వీటి ద్వారా 27% ఐరన్ లోపాన్ని అరికట్టవచ్చని చెబుతున్నారు. ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలను ఆహారంలో చేర్చడం తప్పనిసరని వారు సూచిస్తున్నారు.

# జాపత్రి ఉపయోగాలేంటో తెలుసా..!



జాపత్రి అని పిలిచే ఇది జాజికాయ విత్తనం. మిరిస్టికా ఫ్రాగ్రాన్స్ ఈ కాయం ఎర్రటి బయటి పొరను తీసి సుగంధ ద్రవ్యాలలో వాడతారు. చాలా రకాల వంటకాల్లో మసాలాగా వినియోగిస్తారు. దీనితో ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం.

**జీర్ణక్రియలో సహాయపడుతుంది..**

జాపత్రి జీర్ణ లక్షణాలున్నాయి. కొన్ని సార్లు అజీర్ణం, అపాన వాయువు వంటి జీర్ణ సమస్యలను తగ్గించేందుకు దీనిని ఉపయోగిస్తారు. అలాగే జీర్ణ క్రియను ఉత్తేజ పరచడంలో కూడా జాపత్రి సహకరిస్తుంది. ఇది కడుపు నొప్పి, అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది. జాపత్రి ప్రేగులలో మంటను తగ్గిస్తుంది. జీర్ణ సమస్యలలో సహాయపడుతుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది..**

జపత్రిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి వ్యాధులు, ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతే కాదు, ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఎక్కువ కాలం యవ్వనంగా ఉండే విధంగా సహకరిస్తాయి.

**ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు...**

కొన్ని సాంప్రదాయ పద్ధతుల్లో జాపత్రిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలలో ముఖ్యంగా వాపు తగ్గించే లక్షణాలున్నాయి. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే జావిత్రి వంటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల, శరీరానికి ఆరోగ్యంగా బలంగా ఉండటానికి అవసరమైన అదనపు రక్షణను ఇస్తాయి.

**రక్త ప్రసరణ మెరుగు...**

రక్త ప్రసరణను మెరుగుపరచడంలో జాపత్రి కూడా అద్భుతమైనది. ఈ మసాలాను తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన చర్మ నిగారింపుకు ఇది చాలా ముఖ్యం. సరైన గుండె పనితీరుకు మంచి రక్త ప్రసరణకు కూడా చాలా ముఖ్యమైనది. బలమైన రక్త ప్రసరణను అందించడంలో ఆరోగ్యకరమైన గుండెకు జపత్రి సహాయం చేస్తుంది. జపత్రిలో రక్తనాళాలను విస్తరించేందుకు, రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి సహాయపడే సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధనలో తేలింది, ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

**దంత ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..**

జాపత్రి దంతాలకు మంచిది. ఇది చిగుళ్ళ నొప్పి, పంటి నొప్పులు,నోటి దుర్వాసనతో సహాయపడుతుంది. ఇది నోటి దుర్వాసనతో పోరాడుతుంది. అంతే కాదు జపత్రిలో బ్యాక్టీరియాను చంపి, నోటిలో మంటను తగ్గించే సమ్మేళనాలు ఉన్నాయి.

జలుబు, దగ్గుకు చికిత్స..రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో జావిత్రి ఎంతో శక్తివంతమైనది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు, వైరస్‌ల వల్ల వచ్చే ఇతర అనారోగ్యాల నుండి కాపాడుతుంది. శరీరం, సహజ రక్షణను బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి పని చేస్తుంది.

# బుజ్జాయికి బొజ్జనిండుగా!

పసిపిల్లలకు ఏం పెట్టవచ్చు.. ఏం పెట్టకూడదు అనే విషయంలో బోలెడు సందేహాలు. పెట్టే ఆహారం సరైంది కాకపోతే చిన్నారి ఆరోగ్యానికే ఇబ్బంది. అందుకే వారికి ఏడాది నిండేవరకు ఎప్పుడు ఎలాంటి ఆహారం అందివ్వాలో తెలుసుకోవడం మంచిది. లిపసిపిల్లలకు తల్లిపాలు ఎంత అవసరం. అవి అందనప్పుడు ప్రత్యామ్నాయం ఏంటి? పసిపిల్లలు తల్లిపాలు ఎంత తాగితే అంత తాగించడం మంచిది. ఒకవేళ తల్లిపాలు అందకపోతే వారికి పాల పొడులు ఉత్తమం. గేదె, ఆవు పాలలో ప్రొటీన్, ఫ్యాట్.. ఎక్కువగా ఉంటాయి. నిజానికి వీరికి ప్రొటీన్ మరీ అంత అవసరం ఉండదు. పైగా కొందరు శిశువులకి ప్రొటీన్ అలర్జీ ఉండొచ్చు. జీర్ణవ్యవస్థ సమస్యలు రావచ్చు. అందుకే ఏడాది నిండాకే గేదె, ఆవు పాలు పట్టాలి.

**ఎన్నో నెల నుంచి ఇతర ఆహార పదార్థాలను పెట్టొచ్చు?**

ఆరు నెలల తరవాత ఘన పదార్థాలను ఇవ్వడం మొదలుపెట్టాలి. బియ్యం జావ మొదట అలవాటు చేయాలి. అది తేలిగ్గా అరుగుతుంది. దాన్ని ఎలా తయారు చేయాలంటే... ముందుగా బియ్యాన్ని ఓ ఆరు గంటలు నానబెట్టి... తరువాత నీడలో ఆరబెట్టి పొడి చేయాలి. బియ్యం నానడం వల్ల త్వరగా అరుగుతుంది. ఈ పొడిలో నీళ్లు కలిపి జావలా కాయాలి. ఇది ఎంత పల్చగా ఉంటే అంత మంచిది. ఉగ్గు అనేది ఎనిమిది నెలల తరువాత పెట్టాలి. దీనికోసం మూడు కప్పుల బియ్యానికి కప్పు పప్పు తీసుకోవాలి. వీటిని రాత్రంతా నానబెట్టి ఆతరువాత ఆరబెట్టి పొడి చేసుకోవాలి. దీన్ని ఉడికించి పెట్టొచ్చు. దీంతోపాటు పసిపిల్లలకు రాగులు చాలా మంచివి. వీటిని మొలకలు కట్టించి... కాస్త వేయించి పొడి చేసి జల్లించాలి. దీన్ని జావలా చేసి అందివ్వాలి. ఇలా ఇవ్వడం వల్ల ఆకలి పెంచే ఏఆర్ఎస్ అనే ఎంజైము జీర్ణాశయంలో విడుదలవుతుంది. అలానే చిన్నారులకు ఏ చిరుధాన్యాలు పెట్టినా ఇలానే మొలకలు కట్టించి ఇవ్వాలి. అన్నీ ఒకేసారి కాకుండా ఒకదాని తరువాత మరొకటి పెంచుకుంటే మంచిది. అలానే ఎనిమిదో నెల నుంచీ పొట్టుతీసి సన్నగా తురిమిన బంగాళాదుంప, క్యారెట్ వంటివీ ఈ జావలో కలపొచ్చు. బాగా పండిన అరటి, సపోట, బొప్పాయి మంచివి. ఏడో నెల నుంచి ఈ పండ్లు అలవాటు చేయొచ్చు. తొమ్మిదో నెల రాగానే ఉడికించిన గుడ్డులోని పసుపు సొన పెట్టాలి. తొలిసారి రెండు చెంచాలు తినిపించాలి. వారికి పడుతుందో లేదో ఓ రెండుమూడు రోజులు గమనించాలి. పన్నెండు నెలలు నిండాక పూర్తిగా గుడ్డును పెట్టొచ్చు. అలానే చేపలు కూడా ఏడాది నిండాకే అలవాటు చేయాలి.

డీహైడ్రేషన్ రాకుండా నీళ్లు తాగించమంటారు ఎప్పట్నుంచీ అలవాటు చేయాలి? ..తల్లిపాలు తాగే పిల్లలకు ఆరు నెలల వరకూ నీళ్లేమీ తాగించాల్సిన అవసరం లేదు. పోత పాల పిల్లలకు కాచి చల్లార్చిన నీళ్లు మధ్య మధ్యలో ఇస్తూనే ఉండాలి. ఏడో నెల నుంచైతే ఏ చిన్నారులకైనా పప్పులు, కూరగాయలు ఉడికించిన నీళ్లు తాగించడం అలవాటు చేయాలి. వాటిలో ఎన్నో పోషకాలు ఉంటాయి.

వీటిని అంత త్వరగా ఇష్టపడరు కానీ.. తప్పనిసరిగా తాగించాలి.

**అన్నం ఎప్పుడెప్పుడు తినిపిస్తే మంచిది? ఎంత తినిపించాలి?**

మొదట్లో పావు కప్పు పెడితే సరిపోతుంది. పప్పు కూడా కలిపి పెట్టినా ఫర్వాలేదు. ఉదయం సాయంత్రం పెట్టొచ్చు.



## మంచూరియా గ్రేవీ..

ఇంట్లో వెజ్ మంచూరియా చేయడం తెలుసు. అయితే దానికి సంబంధించిన గ్రేవీ తయారీ మాత్రం సరిగ్గా కుదరడంలేదు. ఇందుకు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలి?

మంచూరియా గ్రేవీ కోసం సన్నగా తరిగిన ఉల్లికాడలూ, అల్లం, వెల్లుల్లీ, పచ్చిమిర్చీ, సోయా సాస్, వెనిగర్, కూరగాయలు ఉడికించిన నీరూ, మిరియాల పొడీ, తగినంత ఉప్పు తీసుకోవాలి. ప్రత్యేకమైన రుచి కావాలనుకుంటే సాధారణ వెనిగర్‌కు బదులు బాల్సమిక్ వెనిగర్ వాడుకోవచ్చు. మొదట ఉల్లికాడలు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చిని నూనెలో వేయించుకోవాలి. తరవాత నీళ్లూ, సోయాసాస్, ఉప్పు, మిరియాల పొడీ వేసుకోవాలి. తరవాత చెంచా మొక్కజొన్న పిండిని కొద్దిగా నీళ్లలో కలిపి ఈ గ్రేవీలో వేయాలి. ఇది మనకు ఎంత చిక్కగా కావాలనుకునేదాన్ని బట్టి అంతసేపు ఉడికించుకోవాలి. గ్రేవీ రుచికరంగా రావాలంటే నీళ్లకు బదులు కూరగాయలు ఉడికించిన నీరు వాడుకోవచ్చు. ఇది చిక్కగా అయ్యాక ముందుగానే వేయించుకున్న మంచూరియా వేసి, రెండు నిమిషాల పాటు ఉడకనివ్వాలి. ఇప్పుడు చిటికెడు ఉప్పూ, పంచదారతోపాటు చెంచా వెనిగర్ వేసుకుంటే సరిపోతుంది. ఒకవేళ గ్రేవీ పలచబడినట్లు అనిపిస్తే ఇంకొంచెం మొక్కజొన్నపిండిని నీళ్లలో కలిపి అందులో వేస్తే చాలు. అలాగే మంచూరియా ఉండల తయారీలోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. సన్నగా తరిగిన కూరగాయ ముక్కలకు రెండు చెంచాల చొప్పున మైదా, మొక్కజొన్నపిండీ, ఉప్పూ, మిరియాల పొడి కలిపి 15 నిమిషాలపాటు పక్కన పెట్టుకోవాలి. కూరగాయల ముక్కల నుంచి వచ్చిన నీటితో చక్కగా ఉండలు చేసుకోవచ్చు. ఒకవేళ మైదా మొక్కజొన్నపిండి తక్కువైతే నీరు ఎక్కువగా వచ్చి ఉండ కట్టడానికి వీలుకాదు. అంతేకాదు ఉండలు నూనెలో వేయగానే విడిపోతాయి. అలాంటి సందేహం ఉన్నప్పుడు కోడిగుడ్డు తెల్లసొన రెండు చెంచాలు కలుపుకోవచ్చు. ఉండలను ఓ అర నిమిషం పెద్ద మంటపై ఉంచి.. తరవాత మంట తగ్గించి వేయించుకుని తీసుకుంటే చాలు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | గురువారం | 14 । ఆగస్టు । 2025

# విజయ్ దేవరకొండకు మరో బిగ్ బ్రాండ్ ఆఫర్




సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో తన ప్రత్యేకమైన స్టైల్, యాటిట్యూడ్ తో కోట్లాది మంది అభిమానులను విజయ్ దేవరకొండ ఇప్పుడు మరో పెద్ద ఆఫర్ ను అందుకున్నారు. రీసెంట్ గా కింగ్ డమ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రౌడి స్టార్ మంచి ఓపెనింగ్స్ ను అందుకున్నాడు. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా తన స్టార్ హోదాను పెంచుకుంటూ వెళుతున్నాడు.ఇక ఇప్పుడు నేషనల్ లెవెల్లో మరో బ్రాండింగ్ ప్రమోషన్ తో వైరల్ అవుతున్నాడు. ప్రముఖ బ్రాండ్ మెక్‌డోవెల్స్ సోడా అంబాసడర్ తమ కొత్త బ్రాండ్ అంబాసడర్‌గా విజయ్ దేవరకొండను ప్రకటించింది. ఈ కాంపెయిన్‌లో ఆయనతో పాటు బాలీవుడ్ యంగ్ స్టార్ కార్తిక్ ఆర్యన్ కూడా ఉన్నారు. ఇద్దరూ కలిసి 'యారీ' అనే థీమ్‌తో భారత యువతలో స్నేహం అనే బంధాన్ని ప్రోత్సహించనున్నారు.విజయ్ దేవరకొండకు ఇది కొత్త కాదు. గత కొన్నేళ్లుగా ఆయన అనేక నేషనల్ ఇంటర్నేషనల్ బ్రాండ్లకు ఫేస్‌గా ఉన్నారు. కానీ మెక్‌డోవెల్స్ సోడా లాంటి పాన్ ఇండియా రీచ్ కలిగిన బ్రాండ్‌తో కలిసిపోవడం ఆయనకు మరో స్థాయి గుర్తింపునిస్తుంది. ఈ బ్రాండ్ ప్రత్యేకంగా యువతలో. విజయ్ కూడా తన సినిమాల ద్వారా, ఆఫ్ స్క్రీన్ పర్సనాలిటీ ద్వారా పాజిటివ్ వైబ్రేషన్‌ను అందిస్తారు.ముఖ్యంగా, 'యారీ' అనే కాన్సెప్ట్‌లో విజయ్ భాగమవ్వడం ఫ్యాన్స్‌కు మరింత ఎగ్జైటింగ్. తన ఫ్రెండ్స్ సర్కిల్, ఇండస్ట్రీ ఫ్రెండ్స్, ఫ్యాన్స్‌తో ఆయన చూపే బంధం చాలా ప్రత్యేకం. ఈ కాంపెయిన్‌లో ఆ పాజిటివ్ ఎనర్జీని మెక్‌డోవెల్స్ వినియోగించుకోవడం ఖాయం. అలాగే కార్తిక్ ఆర్యన్‌తో కలిసి కలవడంతో రెండు విభిన్న ఇండస్ట్రీల యంగ్ ఐకాన్ల కలయిక ఈ అడ్వర్టైజ్‌మెంట్ నేషనల్ లెవెల్‌లో హైప్ క్రియేట్



# తమన్నాని పక్కన పెట్టేశారా..?




మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తుంది. నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూనే గ్లామర్ షో పరంగా కూడా తమన్నా తగ్గేదేలే అనిపించుకుంది. హీరోయిన్ గానే కాదు కొన్ని సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో కూడా చేసి మెప్పించింది తమన్నా. ఐతే సౌత్ లో ముఖ్యంగా తెలుగులో తమన్నాకి మంచి క్రేజ్ ఏర్పడింది. శ్రీతో తెలుగు కెరీర్ మొదలు పెట్టిన తమన్నా హ్యాపీడేస్ నుంచి తిరిగి చూసుకోలేదు.
ఈ ఇయర్ కూడా ఓదెల 2 తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది తమన్నా. సంపత్ నంది నిర్మించిన సినిమా కాబట్టి తమన్నా ఆ మూవీ చేసింది. ఐతే కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్‌గా తమన్నాని సైడ్ చేసేశారు. F 2, F 3 సినిమాల్లో నటించి మెప్పించింది తమన్నా.. ఇక కుదిరితే సీనియర్ హీరోలతో నటించడమే తప్ప మళ్లీ పాన్ ఇండియా స్టార్స్ తో జత కట్టే ఛాన్స్ ఉన్నట్టు కనిపించట్లేదు.ఓదెల 2 తర్వాత తమన్నా తెలుగులో ఒక్క ఛాన్స్ కూడా అందుకోలేదు తమన్నా.. అమ్మడు బాలీవుడ్ లో మాత్రం బాగానే అవకాశాలు సంపాదిస్తుంది. ఇప్పటికే అక్కడ రెండు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. తమన్నా కేవలం సినిమాలే కాదు వెబ్ సిరీస్ లు కూడా చేసేందుకు సై అనేస్తుంది. అందుకే అమ్మడు అక్కడ బిజీగా ఉంది. ఇక సౌత్ కెరీర్ దాదాపు ముగిసినట్టే అని భావిస్తున్న తమన్నా తన పూర్తి ఫోకస్ బాలీవుడ్ మీదే పెట్టాలని చూస్తుంది.తమన్నాకి పర్ఫెక్ట్ అంటే చాలు..తమన్నాకు తెలుగులో ఆఫర్లు రావా అంటే ఆమెను కాదన్నట్టు కాదు కానీ ఏదైనా ఒక రోల్ ఇది తమన్నాకి పర్ఫెక్ట్ అంటే చాలు ఆమె దాకా వెళ్తుంది. అంతేకాదు ఏదైన సినిమాలో స్పెషల్ సాంగ్ అయినా కూడా తమన్నా ఓకే అనేస్తుంది. సో టాలీవుడ్ లో ప్రస్తుతం అమ్మడికి అవకాశాలు లేవు కానీ మళ్లీ తమన్నా కంబ్యాక్ ఇస్తే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే లెక్క.బాలీవుడ్ లో ఐతే తమన్నాకి అవకాశాలు ఇస్తున్నారు. అక్కడ హీరోయిన్ గా కాకపోయినా తమన్నా ఏదో ఒక ఛాన్స్ అనుకుంటూ చేస్తుంది. హిందీలో ఎలాంటి రోల్ చేసినా సరే అది కెరీర్ కి ప్లస్ అవుతుందని భావిస్తుంది తమన్నా.. ఈమధ్య సినిమాల కన్నా డేటింగ్ న్యూస్ లతో ఎక్కువ ట్రెండింగ్ లో ఉన్న తమన్నా మళ్లీ తన ఫోకస్ అంతా సినిమాల మీదే పెడుతుందని తెలుస్తుంది.

# అగ్ర హీరోయిన్లు రచ్చకెక్కడం వెనక పాత కక్షలు



వర్తమానం ఎప్పుడూ గతానికి భవిష్యత్ కి ముడిపడి ఉంటుంది. ఒక వ్యక్తి గతం ఏంటో తెలిస్తే వర్తమానం, భవిష్యత్ ను అంచనా వేయగలం. గతంలో ఇద్దరి మధ్య గొడవలు ఉంటే, దాని పర్యవసానం మళ్లీ ఏదో ఒక గొడవకు దారి తీయొచ్చు. పాత కక్షలు లేదా కడుపు మంటలు ఉండి ఉంటే అది ఏదో రూపంలో వర్తమానంలో బయటపడుతుంది. ఇప్పుడు జయాబచ్చన్ వర్సెస్ కంగన రచ్చను ఆ కోణంలోనే చూడాల్సి ఉంటుందేమో.. అసలింతకీ ఆ ఇద్దరి మధ్యా ఏం గొడవ జరిగింది? అంటే.. తాజా ఈవెంట్లో ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో తనతో సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ, నాటి మేటి కథానాయిక జయా బచ్చన్ దూరంగా నెట్టి వేసారు. ఆ సమయంలో జయాజీ సహనం కోల్పోయి చాలా కోపంగా రుసరుసలాడుతూ కనిపించారు. ఈ వీడియో క్షణాల్లో ఇంటర్నెట్ లో వైరల్ అయింది. అయితే జయాబచ్చన్ లాంటి ఒక సీనియర్ సిటిజన్ ఇంతటి ఆగ్రహానికి గురి కావడం ఆశ్చర్యపరిచింది. ఆమె ప్రవర్తనపై నెటిజనులు ఆగ్రహించారు. ఒక సెల్ఫీ కోసం ప్రయత్నించిన వ్యక్తిని అంతగా నిరాశపరచాలా? అవమానించాలా? అని కొందరు ప్రశ్నించారు. అయితే ఈ వార్ కేవలం సోషల్ మీడియాల వరకే పరిమితం కాలేదు. సీన్ లోకి వివాదాస్పద కంగన ఎంటరవ్వడంతో అది మరింత రచ్చకు తెర తీసింది. ఘటనపై కంగన స్పందిస్తూ, జయా బచ్చన్‌ను చెడిపోయిన విశేషాధికారం కలిగిన మహిళ!%--% అని ఘాటుగా విమర్శించింది. అమితాబ్ జీ భార్య కాబట్టి ప్రజలు ఆమె కోపతాపాలను లేదా చర్యలను భరించారు. ఆ సమాజ్‌వాదీ టోపీ కోడి దువ్వెనలా కనిపిస్తోంది. ఆమె కోడిలా కనిపిస్తోంది! ఇది ఎంతటి అవమానం!%--% అంటూ సెటైర్లు వేసింది. అభిమానిని నెట్టివేసే సమయంలో సమాజ్ వాదీ పార్టీ ఎంపీ జయాబచ్చన్ తో పాటు తోటి పార్లమెంటేరియన్ శివసేన నాయకురాలు ప్రియాంక చతుర్వేది కూడా అక్కడే ఉన్నారు. అభిమాని సెల్ఫీ ఘటన తర్వాత జయాజీ, చతుర్వేది కలిసి అక్కడి నుంచి లోనికి వెళ్లారు. కానీ దీనిని పొలిటికల్ రైవల్రీగా మార్చేస్తూ కంగన ఘాటైన వ్యాఖ్యలు చేసింది.అంటే... ఎందుకు ఉండరు. అతడు సెల్ఫీ దిగాలనుకున్నప్పుడు ముందే అనుమతి తీసుకోవాలని, అలా కాకుండా సెల్ఫీ కోసం జయాబచ్చన్ మీది మీదికి వచ్చాడని కొందరు అన్నారు. ఇది సరికాదని కూడా అపరిచిత వ్యక్తి చర్యను ఖండించారు. ఇక కంగన వర్సెస్ జయాబచ్చన్ గొడవ విషయానికి వస్తే.. అది ఈనాటిది కాదు. ఆ ఇద్దరికీ మధ్య పాత గొడవలున్నాయి. రాజకీయంగా ప్రత్యర్థులుగా ఉన్నారు. తాజా ఇన్సిడెంట్‌ని కక్ష కోణంలో చూడాలా చూడకూడదా? అనేది అటుంచితే, క్వీన్ కంగన ప్రతిసారీ అమితాబ్ బచ్చన్ ని పొగిడేస్తూనే, ఆయన భార్య జయాబచ్చన్ ని అయినదానికి కానిదానికి గిల్లడానికి అలవాటు పడింది. ఇప్పుడు రాజకీయం పరంగాను జయాజీ పార్టీ వేరు.. కంగన పార్టీ వేరు. కంగన భాజపా- ఎన్డీయే తరపున ఎంపీగా గెలిచి అధికారం చేపట్టింది. ఒకానొక సందర్భంలో జయా బచ్చన్ సినీపరిశ్రమ గురించి మాట్లాడుతూ చేసిన కొన్ని కామెంట్లపై కంగన విరుచుకుపడింది.

# ఇంట్రెస్టింగ్ కాంబో సెట్ చేసిన శేఖర్ కమ్ముల.. హిట్ పక్కా అంటున్న ఫ్యాన్స్



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రం కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లే రాబట్టింది. ఇటీవల కుబేర అనే చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ కూడా మంచి విజయం సాధించింది. ఇక ఇప్పుడు నానితో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నేచురల్ స్టార్ నాని తన కెరీర్‌ను వైవిధ్యంగా మలుస్తున్నాడు. ప్రేమకథలతో, కుటుంబ డ్రామాలతో ప్రేక్షకుల మనసు దోచిన నాని, ఇటీవల 'హిట్ 3'లాంటి డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌తో వైవిధ్యాన్ని చూపించాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది.ఇటీవలే 'కుబేర' మూవీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శేఖర్ కమ్ముల, నానితో కలిసి ఎలాంటి కథను సినిమాగా తీయబోతున్నారా అనే ఆసక్తి పెరుగుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది తొలి సినిమా కావడం, ఇద్దరికీ భిన్నమైన ఫాలోయింగ్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో హీరోయిన్‌గా సాయిపల్లవి పేరు వినిపిస్తుంది. ఇది నిజమైతే, ఇది నాని సాయిపల్లవి జోడీకి మూడో సినిమా అవుతుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'ఎంసీఏ' (2017), 'శ్యామ్ సింగరాయ్' (2021) మంచి విజయం సాధించాయి. ప్రేక్షకుల నుంచి హిట్ పెయిర్‌గా గుర్తింపు కూడా పొందారు. శేఖర్ కమ్ములకు సాయిపల్లవి ఫేవరెట్ హీరోయిన్. ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఫిదా' ఆమెకు స్టార్‌డమ్ తీసుకొచ్చింది.ఆ తర్వాత 'లవ్‌స్టోరీ' కూడా మంచి స్పందన తెచ్చుకుంది. తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన డైలాగులు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇప్పుడు అదే దర్శకుడు, అదే హీరోయిన్, కొత్తగా నానితో జత కట్టడం విశేషం. సాయిపల్లవి ఇటీవలే నాగచైతన్యతో నటించిన 'తండేల్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో రూపొందుతున్న భారీ మైథాలజికల్ మూవీ 'రామాయణ' లో సీత పాత్రలో నటిస్తోంది.

# ఈడీ విచారణకు మంచు లక్ష్మీ.. అలా రావాలంటూ షరతు!



గత కొన్ని రోజులుగా ఈడీ అధికారులు మనీ లాండరింగ్ కేస్ తో పాటు బెట్టింగ్ ప్రమోషన్ చేసిన సెలబ్రిటీలను విచారణ చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఇప్పటికే విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్ , రానా దగ్గుపాటి వంటి సెలబ్రిటీలను విచారించిన అధికారులు.. మంచు లక్ష్మిని ఆగస్టు 13వ తేదీన విచారణకు రావాలని పిలుపునిస్తూ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈరోజు ఈడీ అధికారుల ముందుకు మంచు లక్ష్మి హాజరు కాబోతున్నారు.ఇకపోతే 11 గంటలకు ఈడీ కార్యాలయం ముందు హాజరు కాబోతున్న మంచు లక్ష్మికి .. ఏకాంతంగా.. ఎవరి ఇన్ఫ్లుయెన్స్ ఉపయోగించకుండా రావాలి అని చెప్పినట్లు ఇప్పుడు వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఇందులో ఎంత నిజం ఉందో తెలియదు. ఇదిలా ఉండగా మరొకవైపు మంచు లక్ష్మి ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్ లకు సంబంధించి ఎంత రెమ్యూనరేషన్ తీసుకుంది..? వాటి లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు స్టేట్మెంట్లను కూడా తీసుకురావాలి అని నోటీసుల్లో అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం. ఇకపోతే అధికారుల ముందు ఈరోజు ఉదయం 11 గంటలకు మంచు లక్ష్మీ హాజరు కాబోతున్నారు. మరి అక్కడ ఈమె ఎలాంటి ప్రశ్నలు ఈడి అధికారుల నుండి ఎదుర్కోబోతోంది? ఏ విధంగా సమాధానం చెప్పనుంది ? అనే విషయాలు ఉత్కంఠగా మారాయి.ఇదిలా ఉండగా ఈ బెట్టింగ్ యాప్ లు ప్రజల జీవితాలతో ఏ రేంజ్ లో ఆడుకుంటున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా మొబైల్ ఫోన్ ఉంటే చాలు సెలబ్రిటీలు ప్రమోట్ చేసే బెట్టింగ్ యాప్స్ లో పెట్టుబడులు పెట్టి, ఆఖరికి అప్పులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న యువత కూడా ఎంతోమంది ఉన్నారు. ఇక మృతుల సంఖ్య రోజుకి పెరిగిపోతున్న నేపథ్యంలో బాధితుల కుటుంబాల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. బెట్టింగ్ భూతంలో ఇరుక్కొని తల్లిదండ్రులను కోల్పోతున్న పిల్లలు ఉన్నారు.. పిల్లల్ని కోల్పోతున్న తల్లిదండ్రులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే రంగంలోకి దిగిన అధికారులు ముందుగా ఈ బెట్టింగ్ యాప్స్ ను ను ఎవరెవరైతే ప్రమోట్ చేస్తున్నారో.. వారందరినీ విచారించి, ఇకపై ఇలాంటివి చేయకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోబోతున్నట్లు సమాచారం.ఇకపోతే ఇప్పటివరకు ఈ బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ లో భాగంగా 29 మంది సెలబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి .అలాగే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లపై కూడా కేసులు నమోదయ్యాయి. ఇకపోతే ప్రస్తుతం సైబరాబాద్ పోలీస్ స్టేషన్ లో వీరందరిపై కేసు నమోదు అవ్వగా.. ఈ కేసు నిమిత్తం ఈడి అధికారులు రంగంలోకి దిగి విచారణ జరుపుతున్నారు. అలాగే 19 బెట్టింగ్ యాప్ యజమానులపై కూడా కేసు నమోదు చేశారు. త్వరలోనే బెట్టింగ్ భూతాన్ని పూర్తిగా పారద్రోలి , యువత భవిష్యత్తును బంగారుమయం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు అధికారులు. మరి సెలబ్రిటీలు ఇకనైనా తమను నమ్ముకున్న అభిమానులను దృష్టిలో పెట్టుకొని స్వలాభం కోసం ఆలోచించకుండా ఇకనైనా జాగ్రత్తగా మసులుకుంటారేమో చూడాలి.

# సామ్.. ఆ 2 సినిమాల సంగతేంటి?




స్టార్ హీరోయిన్ సమంత అప్ కమింగ్ ప్రాజెక్టుల కోసం ఆమె అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఎంతో వెయిట్ చేస్తున్నా రు. మళ్లీ అప్పటిలా వరుసగా సిల్వర్ స్క్రీన్ పై సమంత సందడి చేయాలని గట్టిగా కోరుకుంటున్నారు. అందులో భాగంగా సోషల్ మీడియాలో ఏ చిన్న వార్త వచ్చినా అవి ఫుల్ గా వైరల్ చేస్తున్నారని చెప్పాలి.రీసెంట్ గా నిర్మాతగా సామ్.. శుభం మూవీతో సందడి చేసిన విషయం తెలిసిందే. తన సొంత బ్యానర్ ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రూపొందించిన ఆ చిత్రంలో క్యామియో రోల్ తో మెప్పించారు. ఇప్పుడు మా ఇంటి బంగారం చిత్రంలో యాక్ట్ చేస్తున్నారు. ఆ సినిమాను కూడా ఆమెనే తన సొంత బ్యానర్ పై నిర్మిస్తున్నారు.బాలీవుడ్ వెబ్ సిరీస్ రక్త బ్రహ్మాండ్ లో కూడా కనిపించనున్నారు. అదే సమయంలో సామ్ అప్ కమింగ్ చిత్రాల కోసం సోషల్ మీడియా కొత్త కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. కానీ ఎలాంటి క్లారిటీ రావడం లేదు. అటు ఆయా సినిమాల మేకర్స్ గానీ.. సమంత గానీ ఇంకా స్పందించడం లేదు. దీంతో అంతా వెయిట్ చేస్తున్నారు.రంగస్థలం మూవీకిగా స్టార్ హీరో రామ్ చరణ్ తో ఇప్పటికే స్క్రీన్ షేర్ చేసుకున్న సమంత.. ఇప్పుడు మరోసారి జత కట్టనున్నట్లు కొన్నిరోజులుగా టాక్ వినిపిస్తోంది. సదరు ప్రాజెక్ట్ అనౌన్స్మెంట్ అప్పుడే వార్తలు రాగా.. ఇప్పుడు మళ్లీ వినిపిస్తున్నాయి. చరణ్ అప్ కమింగ్ పెద్ది మూవీలో సామ్ ఐటెమ్ సాంగ్ లో సందడి చేయనున్నారని వినికిడి.ఇప్పటికే సమంత పుష్పలో చేసిన సాంగ్ తో ప్రపంచవ్యాప్తంగా ట్రెండ్ సృష్టించగా.. ఇప్పుడు మరోసారి అదే రేంజ్ సాంగ్ లో కనిపించి స్టెప్పులు వేయనున్నట్లు సమాచారం. మరోవైపు, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్.. మరికొద్ది రోజుల్లో ఖైదీ 2 మూవీ మొదలుపెట్టనున్న విషయం తెలిసిందే. అందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పుడు ఆ బ్లాక్ బస్టర్ మూవీ సీక్వెల్ లో స్టార్ హీరో కార్తీ సరసన సమంత హీరోయిన్ గా నటించే ఛాన్స్ ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# రజినీ కూలీ.. రిలీజ్‌కు ముందే రూ.100 కోట్లు?




కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్.. ఇప్పుడు కూలీ మూవీతో మరికొన్ని గంటల్లో సందడి చేయనున్న విషయం తెలిసిందే. పవర్ఫుల్ గ్యాంగ్ స్టర్ డ్రామాగా స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఆ సినిమా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానుంది. ఆగస్టు 14వ తేదీ అంటే రేపే వరల్డ్ వైడ్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది.ప్రముఖ సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో నిర్మించిన కూలీ సినిమాలో అనేక స్టార్ నటీనటులు కనిపించనున్నారు. టాలీవుడ్ కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. అమీర్ ఖాన్, శ్రుతి హాసన్, సాబిన్ సాహిర్, ఉపేంద్ర, సత్యరాజ్, మహేంద్రన్ తదితర నటీనటులు ముఖ్యపాత్రల్లో ఆడియన్స్ ను కనువిందు చేయనున్నారు.అయితే ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ వేరే లెవెల్ లో హైప్ క్రియేట్ చేసింది. పాటలు, ట్రైలర్ సినిమాపై ఉన్న అంచనాలను తాకేలా చేసింది. కూలీతో లోకేష్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించారని అంతా ఫిక్స్ అయ్యారు. పక్కా బ్లాక్ బస్టర్ బొమ్మ అని డిసైడ్ అయ్యారు.అంతలా కూలీ మూవీపై బజ్ ఉంది. అయితే గత కొంతకాలంగా రిలీజ్ కు ముందు ఇంత హైప్ క్రియేట్ చేసుకున్న సినిమా ఇదేనని చెప్పాలి. రజినీ కెరీర్ లో కూడా అంతే. ఎందుకంటే ఆయన నటించిన వివిధ సినిమాలు రీసెంట్ గా మెప్పించలేకపోయాయి. జైలర్ తప్ప పేట, పెద్దన్న, వేట్టయాన్ వంటి చిత్రాలకు అసలు హైప్ కనపడలేదు.కానీ ఇప్పుడు కూలీ యమా హైప్ తో రిలీజ్ కానుంది. ఇప్పుడు విడుదలకు ముందే రూ.100 కోట్ల క్లబ్ లోకి చేరనున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికే మేకర్స్ అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ చేయగా.. ఓ రేంజ్ లో జరుగుతున్నాయి. దీంతో ఇప్పటి వరకు రూ.70 కోట్లకు పైగా కూలీ మూవీ.. అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా రాబట్టినట్లు తెలుస్తోంది.ఇంకా రిలీజ్ కు కొన్ని గంటల సమయం ఉంది కాబట్టి రూ.100 కోట్లు రాబట్టడం పక్కాలా ఉందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే కూలీ ఓపెనింగ్స్ రూ.150 కోట్లు సాధించే అవకాశం ఉంటుందనే చెప్పాలి. మొత్తానికి ఫస్ట్ షో పడడానికి ముందే ప్రతిష్టాత్మక క్లబ్ లోకి కూలీ వెళ్లేలా కనపడడం విశేషం. సినిమాకు పాజిటివ్ టాక్ వేస్తే దూకుడు వేరు. రూ.1000 కోట్ల మార్క్ కూడా టచ్ చేసే ఛాన్స్ ఉంది.

# గిల్ రాకతో సంజూకు చోటెక్కడ



**న్యూఢిల్లీ-నవభూమి:** టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ఆసియాకప్ టీ20 జట్టులో చోటు దక్కడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. దీంతో అతను ఏడాది విరామం తర్వాత పొట్టి ఫార్మాట్ ఆడబోతుండడంతో పాటు జట్టు వైస్ కెప్టెన్‌గానూ మారే అవకాశం ఉంది. అయితే, తన కెరీర్‌లో ఆడిన 21 మ్యాచ్‌ల్లో గిల్ ఓపెనర్‌గానే బరిలోకి దిగాడు. దీంతో ఆసియాక్‌పలోనూ అతను అభిషేక్ శర్మకు జతగా ఇన్నింగ్స్ ఆరంభించవచ్చు. అదే జరిగితే ఇప్పటిదాకా ఓపెనర్‌గా ఆడుతున్న సంజూ శాంసన్ పరిస్థితి ఏమిటన్న చర్చ మొదలైంది. భారత్ తరఫున 14 టీ20ల్లో టాపార్డర్‌లో బరిలోకి దిగిన శాంసన్ 182.20 స్ట్రయిక్ రేట్‌తో 512 పరుగులు సాధించాడు. అంతేకాకుండా ఓ క్యాలెండర్ ఏడాదిలో భారత్ తరఫున మూడు సెంచరీలు సాధించిన ఏకైక బ్యాటర్‌గా నిలిచాడు. ఇవన్నీ అతను ఓపెనర్‌గా సాధించినవే. ఇలాంటి నేపథ్యంలో శాంసన్‌ను మరో స్థానంలో ఆడించడం ఎంతమేరకు సబబనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.శాంసన్ కెరీర్‌లో భారత్ తరఫున మూడు టీ20ల్లో మాత్రమే వన్‌డౌన్‌లో దిగాడు. అయితే ఓవరాల్‌గా ఈ ఫార్మాట్‌లో అతడికి మూడో స్థానంలో 133 ఇన్నింగ్స్ ఆడిన అనుభవముంది. 3 సెంచరీలతో 4,136 పరుగులు సాధించాడు. అందుకే ఆసియాక్‌పలో గిల్, అభిషేక్‌తో ఓపెనింగ్ చేయిస్తే ఆ తర్వాత స్థానంలో శాంసన్‌ను ఆడించడం ఉత్తమం. లేని పక్షంలో అతడికి బెర్త్ కష్టమే అవుతుంది. సహజంగా కెప్టెన్ సూర్యకుమార్ నెంబర్ 4లో వస్తుంటాడు. తిలక్, హార్దిక్ ఆ తర్వాత వస్తారు కాబట్టి శాంసన్‌కు ఓపెనర్‌గా కాకుంటే వన్‌డౌన్ స్థానమే సరిపోతుంది. ఇక, ఈ టోర్నీ కోసం శాంసన్ తన సన్నాహకాలను ఆరంభించాడు. మంగళవారం తిరువనంతపురంలోని ఓ స్టేడియంలో కేరళ పోలీస్‌లతో కలిసి ప్రాక్టీస్ చేసిన ఫొటోను ఇన్‌స్టాలో పోస్ట్ చేశాడు.

# రాజ్యసభలోనూ పాస్



**న్యూఢిల్లీ-నవభూమి:** చారిత్రక జాతీయ క్రీడా పాలన బిల్లుకు ఉభయ సభల ఆమోదం లభించింది. లోక్‌సభలో నెగ్గిన 24 గంటల తర్వాత రాజ్యసభలో కూడా బిల్లు పాసైంది. రాష్ట్రపతి ఆమోదంతో త్వరలో చట్టరూపం దాల్చనుంది. జాతీయ డోపింగ్ నిరోధక సవరణ బిల్లుకు కూడా పార్లమెంట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు నిరసనగా విపక్షాలు వాకౌట్ చేసిన సమయంలో కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ బిల్లును మంగళవారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. '20 దేశాల్లో క్రీడా చట్టాలున్నాయి. భారత్‌ను 21వ దేశంగా నిలపమని కోరుతున్నాన'ని సభలో చర్చ సందర్భంగా మాండవీయ వ్యాఖ్యానించారు. కొత్త బిల్లు కారణంగా పరిపాలనలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. అంతేకానీ ప్రభుత్వ నియంత్రణ, జోక్యం ఏమాత్రం ఉండవని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వం బలప్రదర్శనతో బిల్లును పాస్ చేసుకొందని కాంగ్రెస్ పార్టీ నేత జైరాం రమేష్ విమర్శించారు. ఇది బీసీసీఐకి మేలు చేసేలా ఉందని ఎక్స్‌లో పోస్టు చేశారు.
క్రీడా బిల్లును భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు, ఎంపీ పీటీ ఉష స్వాగతించింది. 2036 ఒలింపిక్స్ ఆతిథ్యానికి భారత్ బిడ్ వేసేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో సరైన దిశగా అడుగులు పడుతున్నాయని పేర్కొంది. ఈ క్షణం కోసమే తాను ఎదురుచూస్తున్నట్టు సభలో తెలిపింది. దేశ క్రీడారంగంలో నూతన బిల్లు ఓ మైలురాయి అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కే ప్రశంసించాడు.

# నాలుగోసారి ఐసీసీ అవార్డు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవలి ఇంగ్లండ్ పర్యటనలో పరుగుల వరద పారించిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డుకు ఎంపికయ్యాడు. జులై నెలకుగాను గిల్ ఈ అవార్డును అందుకోనున్నాడు. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్‌లను అధిగమించి గిల్ ఈ పురస్కారాన్ని దక్కించుకున్నాడు. ఇక, ఈ అవార్డుకు ఎంపికవడం గిల్‌కిది నాలుగోసారి. ఈ క్రమంలో అత్యధికసార్లు అవార్డు గెలుచుకున్న తొలి క్రికెటర్‌గా గిల్ సరికొత్త రికార్డు సృష్టించాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**